వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం18, అక్టోబర్, 2022 16 పేజీలు

## పేదలకు ఉన్నత విద్యనుఅందించేందుకే గురుకులాల ఏర్పాటు



16లో..

# ఊరికి దూరం.. రైతుకు భారం

- ఆలంకార ప్రాయంగా మారిన రైతు వేదికలు
- వేదికలో వెంటాడుతున్న సమస్యలు
- కొన్ని చోట్ల ప్రారంభానికే నోచుకోలేని వేదికలు
- లక్షలు వెచ్చించి, లక్షణంగా వదిలేసి..



వ్యవసాయ విభాగం, వరంగల్, ప్రభాతవార్త:

అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, చాలా చోట్ల ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో ఆలంకార ప్రాయాలుగా మారాయి. మరి కొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడంపై అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థం పడుతుంది. మరి కొన్ని చోట్ల రైతు వేదికలను తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు.




2 లో..

# మేడారంపై పట్టింపేది?



తాడ్వాయి, ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన మేడారంపై పట్టింపే లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. మహాజాతర ముగిసిన అనంతరం ఆరు నెలల వ్యవధిలో మినీమేడారం జాతర వస్తుందని అయినప్పటికీ ఏడాది నుండి భక్తులు వస్తున్నప్పటికీ సమస్యలను పట్టించుకుని సౌకర్యాలను కల్పించడం లేదంటున్నారు.



2 లో..

- సమస్యలతో సతమతమవుతున్న భక్తులు
- ఖాళీగా ఉంటున్న ఐటీడీఏ కాంప్లెక్స్‌లు
- జాతర పరిసరాల్లో పేరుకపోయిన చెత్తాచెదారం
- సమస్యలను పట్టించుకోవడం లేదని పూజారుల ఆరోపణ
- ఫిబ్రవరిలోనే మినీ మేడారం జాతర
- నేడు మేడారంలో అధికారులతో కలెక్టర్ సమీక్ష

## అధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి



16 లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు వేగవంతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే పురస్కరించుకుని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు స్వీకరించారు.

## ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి



16లో..

భూపాలపల్లి, ప్రభాతవార్త

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి వారి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు.

## టిప్పర్‌లతో రోడ్డు ధ్వంసం..



16లో..

# ఊరికి దూరం.. రైతుకు భారం

(మొదటి పేజీ తరువాయి..)

రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వ్యవసాయశాఖ అధికారులను రైతులకు అందుబాటులో తీసుకరావడంతో పాటు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరించేందుకు దోహదపడేలా గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన రైతువేదికలను నిర్మించి, రైతులకు అందుబాటులోకి తీసుకవచ్చింది. కొన్ని గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి,క్లస్టర్‌లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రతి రైతు వేదికకు రూ.22 లక్షలతో అన్ని హంగులతో 2021లో నిర్మాణాలు చేపట్టారు.అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, ఊరికి దూరంగా నిర్మించారు. దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా, కేవలం గ్రామ పంచాయతీల వరకే రావడంతో, అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో ఆలంకార ప్రాయాలుగా మారాయి. మరి కొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడం పై అధికారుల పని తీరు ఎలా ఉందో అద్దంపడుతుంది. మరి కొన్ని చోట్ల రైతు వేదికలను తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పలు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు. మరికొన్ని అధికారులు రాని సమయం చూసి,నర్సరీ వాచ్‌మెన్‌లకు విశ్రాంతి గదిలాగా మారిపోయాయి. రైతుల వేదికల ద్వారా వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, అధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, రైతుల సమావేశాల ఏర్పాటు, పంటల మార్పిడి పై రైతులకు అవగహనా సదస్సులు,బ్యాంకుల ద్వారా రుణాలతో పాటు రైతులకు కలిగే సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాల్సిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా రైతులకు మెరుగైన సేవలందించేందుకు ఏఈవోలు అందుబాటులో ఉండేందుకు రైతు వేదికలో నీటి కొరత, మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల కరెంట్ సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాటి నిర్వహణ భారం మోయలేక ఏఈవోలు కొందరు ఆటు వైపు రావడం మానేసినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీల వద్దనే రైతులను కలిసి వెళ్లిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దూరంగా వేదికలు ఉన్నప్పటికీ రైతులు వ్యయప్రయాసలకు ఓర్చి వస్తే, అప్పటికి అధికారులు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. ఫోన్‌లో సమస్యలు తెలుసుకోని,రైతులకు సమాధానం చెబుతున్నారని తెలిసింది. దీంతో గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారిపోయాయని, వాటిలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, రైతులకు నిత్యం అధికారులు రైతు వేదికలో అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ రైతులు కోరుతున్నారు.

# మేడారంపై పట్టింపేది..?

(మొదటి పేజీ తరువాయి..)

బుధ, శుక్ర, ఆదివారాలలోనే కాకుండా ప్రతి రోజు ఏడాది మంది భక్తజనంతో మేడారం కిటకిటలాడుతుంది. జాతర పరిసరాల్లో భక్తులు విడిది చేసి చెట్లు కిందనే వంటవార్పు చేస్తున్నారు. గద్దెల నుండి జంపన్న వాగు వరకు రోడ్డంతా భక్తులతో నిండిపోతుంది. ఎండోమెంట్ అధికారులు మాత్రం శ్రద్ధ చూపిన దాఖలాలు లేవంటున్నారు. ఇదిలా ఉండగా జాతర పరిసరాల్లో చెత్తా చెదారం పేరుకుపోయి ఉంది. దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన జిల్లా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. జిల్లా కలెక్టర్ వస్తున్నారంటేనే మేడారం సందర్శించి వెళ్ళడం జరుగుతుంది. మిగతా రోజులలో మేడారాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇవే కాకుండా సమ్మక్క సారలమ్మల పూజారులు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకుపోయాము. పట్టింపే లేకుండా పోయిందంటున్నారు. ఇప్పటికైనా మా సమస్యలను పట్టించుకొని పరిష్కరించాలని కోరుతున్నారు. జాతరలో భక్తులు సమర్పించే కొబ్బరి బెల్లం, పప్పు, పుట్నాలు పూజారులకు అప్పగించాలని, అదేవిధంగా రోడ్డు వెడల్పు చేయించాలని, రోడ్డు ఆక్రమణకు గురవుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా మేడారంలో నిర్మించిన ఐటిడిఏ కాంప్లెక్స్‌లు నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటిని వాడకంలోకి తెచ్చినట్లు అయితే వ్యాపారస్తులకు ఉపయోగపడుతుందని అంటున్నారు. దీంతో ఐటిడిఏకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే మినీమేడారం జాతర జరుగుతుందని, రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు. ఆయా శాఖల అదికారులు అప్రమత్తంగా ఉండాలని, పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. మంగళవారం మేడారంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పూజారులు, ఆయాశాఖల అదికారులు హాజరవుతున్నారు. ఎండోమెంట్ అధికారులు తెలిపారు.

## మావోయిస్టు గాజ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన డిఎస్‌పి రాములు



**చిట్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మావోయిస్టు గాజ రాజు అజ్ఞాతం వీడి జనీవన స్రవంతిలో కలవాలని డిఎస్‌పి రాములు పిలుపునిచ్చారు. ఈమేరకు డిఎస్‌పి అడ్లూరి రాములు మండలంలోని రామ్‌చంద్రాపురంలో నివాసముంటున్న మావోయిస్టు గాజ రాజు అలియాస్ రవి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈనెల 13న జిల్లా కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన గాజ రాజు తల్లిదండ్రులు ప్రమీల-సదయ్యలకు పోలీసుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. డిఎస్‌పి గ్రామాన్ని సందర్శించి ప్రమీల సదయ్య, సోదరుడు రాజేష్‌ల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డిఎస్‌పి వెంట ఎస్ఐ కృష్ణప్రసాద్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

కిసాన్ సమ్మన్ ద్వారా 12కోట్ల మంది రైతుల ఖాతాల్లో పంట రుణాన్ని జమచేయడం హర్షదాయకమని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం మండలకేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా తెలంగాణలో సుమారు 10లక్షల మంది రైతులు లబ్ది పొందుతున్నట్లు చెప్పారు. సిఎం కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, రవీందర్, శ్రీనివాస్ గౌడ్, రమణా చారి, సుధాకర్ రెడ్డి, వల్లాల ప్రవీణ్, ఓదేలు, రాకేష్, రాజేష్, వివేక్, మైదం శ్రీకాంత్, మహేష్, రాఘవరెడ్డి, తిరుపతి, బుర్ర మురళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం దర్మారం గ్రామంలో కరెంట్ షాక్‌తో కడివెండి నారాయణ వయసు 55 అనే వ్యక్తి మృతి చెందాడు. వృత్తిలో భాగంగా అదే గ్రామంలో బాషబోయిన అయిలయ్య ఇంటి వద్ద తన ట్రాక్టర్‌కు వెల్డింగ్ చేసే క్రమంలో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు అతని కుమారుడు కడివెండి శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎలాంటి పర్మిషన్ లేకుండా బాషబోయిన అయిలయ్య తన ఇంటి నుండి కాకుండా విద్యుత్ స్తంబానికి కరెంట్ వైర్లు తగిలించి పని చేయించడంతో వైర్లు వేడి అయి తెగిపోగా ట్రాక్టర్ డబ్బా ద్వారా మా నాన్నకు కరెంట్ షాక్ తగలడంతో మా నాన్నా చనిపోయాడని అయిలయ్య నిర్లక్ష్యంతోనే మానాన్న చనిపోయాడని అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేశారు.శ్రీనివాస్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నారు.

## అసంక్రమిత రోగులకు కిట్‌బ్యాగులు పంపిణీ

**కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ కార్యక్రమం ద్వారా గుర్తించిన రక్తపోటు, మధుమేహం రోగులకు ఎన్‌సీడీ మందుల కిట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాన ప్రభుత్వం ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బీపీ, షుగర్ రోగులకు మందులు పంపిణీ చేసేందుకు ఎన్‌సీడీ డ్రగ్ కిట్ బ్యాగులను సరఫరా చేసిందని కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు సుకృత, రవిబాబు, సురేష్, చేతన్, రాంప్రసాద్, కో ఆర్డినేటర్ శ్రీకాంత్, సోనియా, విజయలక్ష్మి, భవాని, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలు

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా ఈ నెల 31వ తేదీ వరకు పోలీస్‌శాఖ తరపున నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీస్ విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఈ మధ్య కాలంలో తీసిన తక్కువ నిడివి గల షార్ట్ ఫిలిం, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 23వ తేదీ లోపు ఎస్పీ కార్యాలయంలో అందించాలని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 9440113300 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పోడుభూముల సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోడు భూములు సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రూ సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని పెద్ద ఆర్లగూడెం గ్రామపంచాయతీలో ఫారెస్టు అదికారులు, కార్యదర్శులు నిర్వహిస్తున్న పోడు భూముల సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఆర్లగూడెం గ్రామశివారులో పోడుభూముల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యటించి రికార్డులను పరిశీలించారు. ఆర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి. ధరఖాస్తులలో ఉన్న విస్తీర్ణంలో తేడాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారుల మధ్య సమన్వయంతో సర్వే నిర్వహించాలని ఆయన తెలిపారు. గతంలో సర్వే చేసిన భూములను సంబంధించిన హక్కుదారులు మృతిచెందితే వారి యొక్క వారసులకు గ్రామసభలో చర్చించిన తరువాత నిజమైన వారసులైతే వారికి భూములు చెందే విధంగా గ్రామసభ తీర్మానం అయిన తరువాతనే రికార్డులు పొందు పరచాలని, సర్వే నిర్వహించేటప్పుడు గ్రామసభలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా గ్రామస్తుల సంతకాలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి తెలిపారు. ఆంధ్ర, తెలంగాణల సరిహద్దులో ఉన్న రైతుల భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే ఆ భూముల సర్వేను నిలిపివేయాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలు వచ్చిన తరువాత సర్వేను పూర్తి చేసి రైతులకు న్యాయం చేయడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఆరై ఆదినారాయణ, ఆర్‌వోఎఫ్ఆర్‌డీటీ శ్రీనివాస్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ అన్నపూర్ణ, స్థానిక సర్పంచ్ కొర్సా సునీత, ఎఫ్ఎస్‌వో భాగ్యనాయక్, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, ఎంపీవో ముత్యాలరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.



# తపాలా భీమాపై ప్రజలకు అవగాహన

## పలువురుకి తపాలా భీమా నమోదు



రామగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తపాలా భీమాతో కుటుంబంకు కలిగే ప్రయోజనాలను సెంటీనరీకాలనీ పోస్టల్ కార్యలయ మేనేజర్ నరేంద్రచారి లద్నాపూర్ గ్రామ ప్రజలకు వివరించారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యలయంలో సర్పంచ్ బడికెల విజయ ఆధ్వర్యంలో తపాలా భీమాపై పథకంపై సెంటీనరీకాలనీ పోస్టల్ శాఖ వారు అవగాహనలు కల్పించారు. ముందుగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరు తపాలా భీమాను కలిగి ఉండాలన్నారు. తపాలా భీమాతో ప్రతి భీమా దారుడి కుటుంబంకు భారోసా ఉంటుందన్నారు. తక్కువ ప్రీమియంతో తపాలా శాఖ నుంచి కల్పింస్తున్న భీమా ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. తపాల నుంచి కల్పిస్తున్న రెండు రకాల భీమాలకు 18సంవత్సరాల వయస్సు నుంచి 65సంవత్సరాల వయస్సు వారు అర్హులని అన్నారు మొదటిది రూ.399ల పథకంలో కలిగే ప్రయో జనాలు, అదే విధంగా రూ.299ల సంవత్సర కాలంలో పథకంలో కలిగే ప్రయోజ నాలను వివరించారు. అనంతరంలో గ్రామంలోని పలువురికి భీమాను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఎస్‌పీఎం వనం రవీందర్ రావు, వెంకన్న, శ్రీనివాస్, శిరీష, సుష్మిత, జహూర్, అబ్బ శ్రీనివాస్, అనిల్, రమేష్, చాంద్ పాషా. తదితరులున్నారు.

## కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామానికి చెందిన కళాకారుడు శాంకరి అశోక్ గత వారం రోజుల కిందట అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని సోమవారం రోజున గాగిరెడ్డిపల్లి కళాకారుల సంఘం పరామర్శించి కుటుంబానికి 11వేల రూపాయల ఆర్థిక నగదు సాయాన్ని అందజేశారు. తోటి కళాకారుడు అశోక్ మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి, చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి తోచినంతలో కళాకారుల సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, కళాకారుల సంఘం సన్నీ పాల్గొన్నారు.

## ముదిరిన వివాదం, ఇద్దరి ఆత్మహత్యాయత్నం

### -పోడు భూమల సర్వేలో గొడవ

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం భూక్యతండా పరిధిలోని రాశిగుట్టతండాలో పోడు భూమల సర్వే వివాదం ముదిరింది. సోమవారం ఇద్దరు పోడు రైతుల ఆత్మహత్యాయత్నంతో ఉద్రిక్తత నెలకొంది. రాశిగుట్టతండాలో శివరాం, గంగారాం, భోజ్యా, రవిలు శివారులోని భూమిని సాగుచేస్తున్నారు. అయితే భూక్యతండాకు చెందిన పలువురు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగానే తమ భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని బాధిత రైతులు ఆరోపించారు. భూమి సర్వేకు వచ్చిన అధికారులను వెనక్కి పంపించారని తండాలో పంచాయతీ నిర్వహించారు. తమకు న్యాయం జరగదేమోనన్న మనస్థాపంతో బాదవత్ శివరాం, కమలవ్వలు పొలంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు 108 వాహనంలో ఎల్లారెడ్డిపేటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. చికిత్సకు నిరాకరించిన మహిళను ఎస్సై గూడ అపూర్వరెడ్డి పోలీసు వాహనంలో ఆసుపత్రికి పంపించారు. సర్వే విషయంలో గొడవలు పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**-రంగంలోకి ప్రభుత్వ ఉద్యోగులు**

పల్లెల్లో పోడు భూములకు హక్కులు దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగులు సైతం పోటీ పడుతున్నారు. తమ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయించి సర్వే చేయిస్తున్నారు. తాయిలాలలను ఆశగా చూపుతూ ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని బావుసింగ్‌నాయక్‌తండాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని పలువురు ఆందోళనకు దిగారు. అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

## హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### - హోమియో పతి వైద్యురాలు డాక్టర్ శ్రీవాణి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని సీతంపేట గ్రామంలో సోమవారం నిర్వ హించిన హోమియో వైద్య శిబి రానికి అనూహ్య స్పందన లభించింది. హోమియో వైద్య శిబి రాన్ని ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ప్రారంభిం చారు. అనంతరం అయుష్ కర దీపిక పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 350 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం హోమియో డిస్పెన్సరీ వైద్యురాలు డాక్టర్ వినయ కుమారీ, సర్పంచ్ పులిపాక నగేష్, పంచాయతీ కార్యదర్శి శ్యాంపటేల్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎఎన్ఎం దుర్గ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ దేశిని చిన్నమల్లయ్య జయంతి వేడుకలు

### గౌరవెల్లి ప్రాజెక్టుకు దేశిని పేరుపెట్టాలని జడ్పీటీసీ డిమాండు

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య 89వ జయంతి వేడుకలు సోమవారం రోజున గ్రామంలోని వారి విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీటీసీ గీకురు రవీందర్ దేశిని చిన్న మల్లయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళీ అర్పించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ చిగురుమామిడి మండలం నుండి నిరాడంబర, నిస్వార్థ రాజకీయ నాయకుడిగా ఎదిగన చిన్న మల్లయ్య బొమ్మనపల్లి గ్రామానికి నాలుగు సార్లు సర్పంచ్‌గా, ఇందుర్తి పాత నియోజక వర్గానికి వరుసగా నాలుగు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత చిన్న మల్లయ్యది అని కొనియాడారు. వారి పరిపాలన సమయంలో మండలంలో చేసిన అభివృద్ధి పనులు నేటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని అన్నారు. హుస్నాబాద్‌కు వరద కాలువ ద్వారా నీళ్ళు ఇవ్వాలని నాలుగు దశాబ్దాల ఉద్యమాన్ని కొనసాగించిన ఘనత చిన్న మల్లయ్య గారిదని, ప్రస్తుతం నిర్మాణం పూర్తి కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టుకు స్వర్గీయ దేశిని చిన్న మల్లయ్య పేరు పెట్టాలని డిమాండు చేశారు. అనంతరం వారి సతీమణి దేశిని రాజేశ్వరమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి తిరుపతి, మాజీ ఎంపిటీసీ కత్తుల రమేష్, నాయకులు పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, బుర్ర శ్రీనివాస్, ఎండీ సర్వర్‌పాషా, ముంజ ప్రకాష్, దేశిని రాజయ్య, మామిడి వెంకటేష్, బుర్ర పర్శరాములు, తోడేటి శ్రీనివాస్, చట్ల సమ్మయ్య, దేశిని చిన్న మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దండి కెనాల్‌లో పడి మరిపెడ వాసి మృతి

మరిపెడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు దండి కెనాల్‌లో పడి మరిపెడ మున్సిపాలిటీకి చెందిన ఒక యువకుడు ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గూడూరు సాయికుమార్ (27) తన స్నేహితులతో కలిసి కారులో శ్రీశైలం ప్రాజెక్ట చూడటానికి వెళ్తున్న క్రమంలో నల్గొండ జిల్లా - మహబూబ్‌నగర్ సరిహద్దులో ఉన్న దండి కెనాల్ వద్ద సెల్ఫీ ఫొటోలు దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కెనాల్‌లో పడ్డాడు. స్థానికులు ఒడ్డుకు చేర్చేలోగా మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

## కారు, బైక్ ఢీ ఒకరు మృతి

తొర్రూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:



కారు, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన డివిజన్ కేంద్రంలో దుబ్బతండ ప్రాంతంలో సోమ వారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జనగాం జిల్లా, పాలకుర్తి మం డలం, దర్దెపల్లి గ్రామానికి చెందిన మేక సతీష్ కుమార్ అనే వ్యక్తి జిల్లాలోని దంతాలపల్లి మండలం రేపోని గ్రామానికి భార్యతో పాటు పిల్లలను తీసుకురావడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఖమ్మం వైపు నుండి గుంటూరు ప్రాంతానికి చెందిన ఎపి09బిఎక్స్4356 అనే మారుతీ కారు ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై మృతుని భార్య మానస పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని 2వ ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

### రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం

గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని వేరు వేరు ప్రాంతాల్లో సోమవారం జరిపిన దాడుల్లో ద్విచక్రవాహనాలపై అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 10 లీటర్ల గుడుంబాను పట్టుకొని ద్విచక్రవాహనం సీజ్ చేయడం జరిగిందని, గుడుంబాను తరలిస్తున్న నెక్కొండ మండల చిన్న కొర్పోలు గ్రామవాసి అజ్మీర సుందర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మరో ఎస్ఐ దిలీప్ ఆధ్వర్యంలో గూడూరు బస్టాండ్ ప్రాంతంలో పె ట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఒక ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 20 లీటర్ల గుడుంబాను పట్టుకొని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని, గుడుంబా తరలిస్తున్న చిన్నకొర్పోలు వాసి భూక్య హరిలాల్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని, గుడుంబా రవాణాదారులను ఇద్దరిని అరెస్టు చేసి ద్విచక్రవాహనాలను స్టేషన్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు.

# పరకాల వార్త

## శ్రీ మంజునాథ ఆధ్వర్యంలో గోవుల పంపిణీ



నెక్కొండ,ప్రభాతవార్త

శ్రీ మంజునాథ ఆద్వరంలో గోవుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండంలోని సూరిపల్లి గ్రామపంచాయతీ పరిదిలో 10 మంది రైతులకు 20 లేగదూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ గోశాల ఫెడరే షన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ రైతులు సేంద్రీయ పద్దతిలో పంటలు పండించడం ద్వారా భూసారం పెరుగుతుందని ఫెస్టిసైడ్ వాడడం వలన భూసారం దెబ్బతిని భవిష్యత్ తరాలకు విషపూరితమైన నేలను అందించిన వారిమి అవుతామని అదేవిదంగా గోవులను పెంచడం ద్వారా గోమాతను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లని పిలుపునిచ్చారు. దీపావళి పండగను పునస్కరించుకొని ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన గోవు పేడతో ప్రమిదలు తయారు చేసి గోశాల దా ్వరా పంపణీ చేస్తున్నామని వాతావరణ కాలుష్యాన్ని కాపాడిన వారము అవుతామని మాప్రయత్నం అన్నారు. మీరందరూ రైతులకు సహకరించి గోశాలలో తయారు చేసిన ప్రమిదల్ని వాడి వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర ్పంచ్ గాతా భాస్కర్ లేబర్ యూనియన్ నాయకులు డా. కె రంగారావు,తెలంగాణ గిరిజన ప్రజా సంఘం ప్రసిడెంట్ ఈ కిషన్ పవర్ గోశాల ప్రతినిదులు వెంకన్న మిట్టు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కమిషనర్‌కు బాలోత్సవ్ ఆహ్వానము



కార్పొరేషన్, అక్టోబర్ 17ప్రభాతవార్త:

భద్రాచలంలో వచ్చే నెల 12 నుంచి బాలల పండుగ సందర్భంగా రామయ్య సన్నిధిలో బాలోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి తప్పకుండా రావాలని ఖమ్మం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరికి ఆట బాలోత్సవ్ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు అందజేశారు. చిన్నారుల కళా ప్రదర్శనలు, 24 అంశాలు, 44 విభాగాలలో పోటీలు ఉంఆయని నేషనల్ లైవ్ చిల్డ్రన్స్‌డే సెలబ్రేషన్ సందర్భంగా వచ్చే నవంబర్ 12 నుంచి 14 వరకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని మిథిఆ స్టేడియం ఎదురుగా చిత్రకూట మండపంఓ బాలోత్వ్ జరుగుతుందని, 4 నుంచి 16సంవత్సరాల మధ్య వయసు గల బాలబాలికలు పాల్గొనే ఈ వేడుకలో మూడు కేటగిరీలలో పోటీలు జరుగుతాయన్నారు.బాలోత్సవ్‌కు వచ్చే విద్యార్థులందరికి ఉచిత వసతి, భోజనం ఉచిత ఎంట్రీలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు టీచర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నాయుడు, ఆర్గనైజర్ రమేష్ పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం పేరిట ప్రజాధనం వృథా...

### -సహ చట్టం అధ్యక్షుడు అరుణ్ కుమార్



కాటారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పల్లె ప్రకృతి వనం పేరిట ప్రజాధనం వృధా అవుతుందని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్ ఆరోపించారు. కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దంతలపల్లి గ్రామంలో అటవీ దగ్గర పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించారన్నారు. కానీ ప్రకృతి వనంలోకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదని, అది ఏమాత్రం ప్రజలకు ఉపయోగపడడం లేదన్నారు. అందులో మొక్కలు చనిపోయి, ఎండిపోయాయని అన్నారు. వర్షం నీరు నిల్వ అయి పిచ్చి మొక్కలు పెరిగాయాన్నారు. చుట్టూరా వేసిన ఫిన్సింగ్ ఫోల్స్ విరిగి పోయాయని అన్నారు. ఎటువంటి ఉపయోగం లేని స్థలంలో నిర్మించడంతో ప్రజాధనం వృధా చేయ్యడమే అవుతుందని అన్నారు. అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లేని యెడల సహ



చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చిదినపెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వనపర్తి రాజేష్, గట్టు రాజశేఖర్, తాటిపెల్లి కృష్ణ, మైనం శీను, అంతర్గాం రాజబాబు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## మానవ అక్రమ రవాణా పెద్ద నేరం - ఎస్సై బండారి

### ప్రజ్వల స్వచ్చం సంస్థ ఆధ్వర్యంలో అవగాహన



రాయపర్తి, ప్రభాతవార్త

మానవ ఆక్రమ రవాణా పెద్ద నేరమని స్తానిక ఎస్సై ఐ బండారి రాజు అన్నారు.సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రజల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మహిళా శిశు సంక్షేమ శాఖ వర్ధన్నపేట ప్రజెక్ట్ వరంగల్ జిల్లా ఆద్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పైన అంగన్వాడి టీచర్‌లకి 2 రోజుల శిక్షణ తరగతులు సిడిపివో శ్రీదేవితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మానవ రవాణా పెద్ద నేరమని ఉద్యోగం సినిమా అవకాశాల పేరుతో మోసాలు చేసి వేరే దేశలో అమ్ముతున్నారని ఒఇక అంగన్వాడి టీచర్‌గా భాదితులను రక్షిస్తూ నేరస్థులను చట్టానికి అప్పగించాలని సూచించారు.అనంతరం సీడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ తమ పరితిలోని అమ్మాయిలను మహిళలను అప్రమత్తం చేయాలని వారి సేర్వోలో ఉండే ప్రతి వ్యక్తి గురించిన పూర్తి సమాచారం దగ్గర ఉండాలని ఉద్యోగాల పేరుతో ఎవరైనా గ్రామంలో సంచరిస్తున్నట్లు ్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.యువత ఈ టైంలోనే పక ్కదారి పట్టి డ్రగ్స్‌కి గురి అవుతారు కాబట్టి వారికి అవగాహన కల్పించాలి.అర్కమ రవాణాకు గరయ్యే అవకాశ ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజ్వల రా ష్ట్ర సమన్వయ కర్త సురేష్,అంగన్వాడి సూపర్‌వైజర్‌లు సత్యవతి,విజయ లక్ష్మి,లలిత,ప్రజ్వల సంస్థ అసిస్టెంట్ రో ఆర్డినేటర్ శ్రావ్య శృతి,వివిద గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో ఆంగ్ల విద్య

### -చెక్కుల పంపిణీ సభలో మంత్రి పువ్వాడ

రఘునాథపాలెం, అక్టోబర్ 17ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ పథకాల కింద మంజూరైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు భారం కాకుండా ఉండాలనే లక్ష్యంతో సిఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టి వారికి పెద్దదిక్కుగా నిలుస్తున్నారన్నారు. ఆడబిడ్డలు కంటతడి పెట్ట వద్దని,



వారి పెండ్లిళ్ల కోసం అప్పులు చేయకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాల ద్వారా వారి కుటుంబాలలలో వెలుగులు నింపుతు న్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏనిమిది ఏండ్ల హయంలో కార్పొరేట్ పాఠశాలలో చదువుకోలేని వారి కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలను ప్రోత్సహించాలని సాధారణ ప్రసవాల కోసం సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్‌ల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ పథకం కింద ఆడపిల్ల జన్మిస్తే రూ. 13వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ. 12వేల చొప్పున ప్రసవాల అనంతరం తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందన్నారు. నియోజకవర్గంలో 64 చెక్కులకు రూ. 64 లక్షల విలువైన వాటిని లబ్ధిదారులకు అందిం చారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద నేటి వరకు రూ.70 కోట్లు అందించడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి లబ్ధిదారుల తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు శైలజ, నరసిం హారావు, మేయర్ పునుకొల్లు నీరజ, నియోజకవర్గంలోని లబ్ధిదారులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకందారుల పై కేసు నమోదు

వర్ధన్నపేట, ప్రభాతవార్త




అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఎక్సైజ్‌శాఖ సీఐ పవన్ తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని ఇల్లంద గ్రామంలో అనధికారికంగా మద్యం అమ్మకందారులపై సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఆరు బీరు సీసాలు, 4.3 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## పదిమంది బైండోవర్

వర్ధన్నపేట, ప్రభాతవార్త

గుడుంబా తయారీకి పాల్పడిన పదిమందిని పర్వతగిరి తహశీల్దార్ కోమి ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ పవన్ సోమవారం తెలిపారు. వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పర్వతగిరి, ఏనుగలు, చింత నెక్కొండ, భటు తండాలలో వరంగల్ ఎనో ఫ్రోర్స్మెంట్ టీం,వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లుతెలిపారు. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఎన్ఫోర్స్మెంట్ఎస్సై కిషోర్‌బాబు, సిబ్బంది, ఎక్సైజ్ పోలీస్ ఉన్నారు.

## దుస్తుల పంపిణీ

రఘునాథపాలెం, అక్టోబర్ 17ప్రభాతవార్త:

మాతృభూమి సేవా సొసైటీ నిర్వాహకులు సోమవారం శ్రీ లక్ష్మినగర్ కాలనీలో నివసిస్తున్న వలస కార్మికులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. సుమారు 100 మందికి వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాటిని పేదలకు అందజేశారు. సేవా కార్యక్రమాలలో భాగంగా కాలనీవాసులకు చీరలు, వివిధ రకాల దుస్తులను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్ పాల్గొన్నారు.

## వనరులు లభ్యతమేరకు దివ్యాంగులకు సేవలు

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17, ప్రభాతవార్త:



వనరులు లభ్యతమేరకు దివ్యాంగులకు సేవలు అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ విశ్వవిద్యాలయ పని నిమిత్తం విచ్చేసే ఉద్యోగులు, విద్యార్థుల సౌకర్యార్థం విశ్వవిద్యాలయ డిఫరెంట్లీ ఎబ్లేడ్‌సెల్ ఆధ్వర్యంలో ఒక వీల్‌చైర్‌ను పరిక్షల విభాగంలో ఏర్పాటు చేసినట్లు, ఉద్యోగులు, విద్యార్థులు పరీక్షల విభాగం లోపల ఒక సెక్షన్ నుంచి మరొక సెక్షన్‌కు ప్రవేశించడానికి ఉపయోగపడుతుందని ఆచార్య రమేష్ తెలిపారు. ముందు ముందు మరిన్ని సౌకర్యాలు కల్పితమని ఆచార్య రమేష్ తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డిఫరెంట్లీ ఎబ్లేడ్‌సెల్ సంచాలకులు డాక్టర్‌ఎ.రాజు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ మహమ్మద్ ముస్తఫా, డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ ఎస్.జ్యతి, డాక్టర్‌సిహెచ్.రాధిక పాల్గొన్నారు.

## మంజుల పార్థీవదేహానికి నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు

శాయంపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:



జడ్పీహెచ్‌ఎస్ మాందారిపేట ప్రధానోపాధ్యాయురాలు మంజుల జీవకిరీటం అకాల మరణం చెందారు. వారి అకాల మరణానికి చింతిస్తూ పరకాలలోని వారి స్వగృహంనందు పీఆర్‌టీయుటీఎస్ శాయంపేట, పరకాల మండలశాఖలకు చెందిన పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు. ఈసందర్భంగా పీఆర్‌టీయు టీఎస్ హన్మకొండ ప్రధానకార్యదర్శి ఫలీత హరి మాట్లాడుతూ వారి మరణం విద్యారంగానికి తీరని లోటు అని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు పీఆర్‌టీయులో కొనసాగుతూ ఒక టీచర్‌గా, హెచ్‌ఎంగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ సందర్భంగా శాయంపేట మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోటరాజా యుగంధర్, సుధాకర్ రాథోడ్ పరకాల మండల శాఖ అధ్యక్షులు మోడెం రాజేందర్‌బాబు, సంధ్య,శ్రీధర్, రఘు, స్వామి, శశికాళాదేవి, చంద్రకళ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా టిఆర్‌ఎస్ పార్టీ, భీమాతో కుటుంబానికి ధీమా

### - రెండు లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని ఆవునూరు గ్రామానికి చెందిన పాతూరి నర్సా రెడ్డి టిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త గత ఏప్రిల్ నెలలో బైక్ యాక్సిడెంట్‌లో మరణించగా అతడికి టిఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం వలన అతని భార్య పాతూరి అంజవ్వకు మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వారి ఇంటికి వెళ్ళి చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్ది కళ్యాణి, భాను మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయరామారావు, సర్పంచుల ఫోరం మండల మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, కనమేని శ్రీనివాస్‌రెడ్డి, ఆవునూరు మాజీ సర్పంచ్ వేణురావు, గూడూరి భరత్, పద్మరెడ్డి, సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రోడ్డ దేవదాస్, మండల నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా ఆపద కలిగిన కుటుంబాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు మండల పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బీపీఈడీ నాల్గవ సెమిస్టర్ పరీక్షల పరిశీలన

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17, ప్రభాతవార్త:



విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాలలో బీపీఈడీ నాల్గవ సెమిస్టర్ పరీక్షల తీరు తెన్నులను వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సోమవారం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భాస్కర్ తదితరులు వైస్ చాన్సలర్ వెంట ఉన్నారు. పరీక్షలు ప్రవాంతంగా పూర్తయినట్లు ఆచార్య మల్లారెడ్డి తెలిపారు.

## విద్యార్థిని పూజామాధురికి నగదు పురస్కారం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17, ప్రభాతవార్త:



కేయూ ఎంఎల్ఐఎస్‌సీ(2020-21) విద్యాసంవత్సర విద్యార్థిని పూజా మాధురికి వెంపటి లక్ష్మీనారాయణ చారిటబుల్‌ట్రుస్టు వారి నగదు పురస్కారం రూ.10వేలు ట్రస్టు బాధ్యులు డాక్టర్ కోలాహలం రామ్‌కిషోర్ చేతుల మీదుగా అందచేసినట్లు విభాగ అధిపతి డాక్టర్ బి.రాధికరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ ట్రస్టు ద్వారా ఎంఎల్ఐఎస్‌సీలో అత్యుత్తమ ప్రతిభ, మార్కులు సాధించిన విద్యార్థులకు అందచేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాల్వ రాజప్రసాద్‌రెడ్డికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఇండియన్ న్యూస్ పేపరన్ సొసైటీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన కాల్వశ్రీరాంపూర్ చెందిన ఓ దినపత్రిక అడ్వర్టైజ్మెంట్ ఎడిటర్ కాల్వ రాజప్రసాద్‌రెడ్డిని సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాల్వ రాజప్రసాద్‌రెడ్డి ఇండియన్ న్యూస్ పేపర్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకరమన్నారు. కాల్వ రాజప్రసాద్‌రెడ్డి సింగిల్ విండో కార్యాలయముకు 5 గుంటల భూమిని కాల్వశ్రీరాంపూర్‌లో విరాళంగా ఇవ్వడం జరిగింది అన్నారు. మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి గతంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు కూడా భూమిని 1980 లోనే విరాళంగా ఇచ్చి ఆసుపత్రిని కట్టించడం జరిగిందన్నారు. నానబాటలోనే నడుస్తున్న కాల్వ రాజప్రసాద్‌రెడ్డిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కాల్వ రాజప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న కాల్వ రామచంద్రారెడ్డి ఆశయంతో ముందుకు పోతున్నాము అన్నారు. ఆయన విగ్రహం ముందు నన్ను సన్మానించడం నాకెంతో సంతృప్తినిచ్చింది అన్నారు. నేను ఎక్కడ ఉన్నా నా పుట్టిన గ్రామం పై పై మమకారం ఎప్పుడు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి,సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు, ఎంపీటీసీ మాదాసు సువర్ణ రామచంద్రం,సింగిల్ విండో వైస్ చైర్మన్ కామెడీ సంధ్యా వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ నిదానపురము దేవయ్య, సింగిల్ విండో సొసైటి సీఈవో కోలేటి శ్రీనివాస్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.




## కేయూ విద్యార్థుల సౌకర్యాలపై వివిధ సంస్థలతో సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 17, ప్రభాతవార్త:



హన్మకొండ కేయూలో వీసీ తాటికొండ రమేష్‌తో హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, దినేషనల్ కన్జూమర్‌రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి సోమవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా కేయూ విద్యార్థులకు మరింత సౌకర్యాలు వివిధ సంస్థలతో కలిసి ఎలా చేయవచ్చు, ఎలా మెరుగు పర్చాలి, హాస్టల్‌లో మౌళిక సదుపాయాలు ఎలా మెరుగు పర్చువచ్చు వంటి అంశాలు మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా ఆడపిల్లలకు, అలాగే విద్యార్థులకు ఉమెన్ ఎంపవర్మెంట్, ఎడ్యుకేషన్ వినియోగదారులు హక్కులచట్టం, పాజిటివ్ థింకింగ్‌తో లైఫ్ ఎలా లీడ్ చేయవచ్చు అన్న అంశాలపై డాక్టర్ అనితారెడ్డి పిల్లలకు ఉచిత అవగాహన కార్యమ్రాలు తమ తరుపున అందిస్తామని తెలిపారు. విద్యార్థుల ఉన్నతికోసం అనునిత్యం ఆలోచించే వైస్‌ఛాన్సలర్ జిల్లాలో ఉండడం అభినందనీయం అని డాక్టర్ అనితారెడ్డి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇసి మెంబర్ డాక్టర్ టి.సుమతి ఉమామహేశ్వరి, డాక్టర్ తిరుమలదేవి పాల్గొన్నారు.

## ఈనెల 25న రాములోరి ఆలయం మూసివేత

ప్రభాతవార్త, ఇల్లందకుంట:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ఈనెల 25 మంగళ వారం రోజు సూర్యగ్రహణం ఉన్నందున స్వామివారి ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయంలను కూడా ( స్వామివార్లకు అర్చనలు, అభిషేకములు మహానివేదన కార్యక్రమాలు నిర్వహించిన పిదప ) ఉదయం 9-30 నుండి స్వామివారి ఆలయాన్ని మూసివేసి తిరిగి 26 బుధవారం రోజున ఉదయం 6 గంటలకు స్వామివార్లకు మహాసంప్రోక్షణ కార్యక్రమములు, అభిషేకములు, మహానివేదన కార్యక్రమాలు జరిపిన అనంతరం ఉదయం 7 గంటల నుండి భక్తులకు స్వామి వారి దర్శనభాగ్యం కల్పించబడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. కావున భక్తులు ఇట్టి విషయాన్ని గమనించి దేవాలయ సిబ్బందికి సహకరించ గలరని కోరుచున్నారు.

## దుబాయ్‌లో దర్మచక్ర పరివర్తన దిన్

రామడుగు ప్రభాతవార్త:



అంబేద్కర్ సేవా సమితి ఆద్వర్యంలోదుబాయ్‌లో 66వ దర్మచక్ర పరివర్తన దిన్ రామడుగు మండలం రంగశాయిపల్లి గల్ఫ్ ఇంచార్జ్ చిలుముల రమేష్ సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ హిందూ మతాన్ని వదలి బౌద్ధ మతాన్ని స్వీకరించిన దినాన్ని పురస్కరించుకుని ధర్మ చక్ర పరివర్తన దిన్ జరుపుకోవడం జరిగిందని అద్యక్షులు జైత నారాయణ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవా సమితిలో కుల మత బేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. దుబాయ్‌లో 66వ ధర్మ చక్ర పరివర్తన జరుపుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో మస్కట్, ఖతర్, సౌదీ కువైట్, బైరాన్, గల్ఫ్ దేశాలలో ధర్మ చక్ర పరివర్తన దిన్‌జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి అంతర్జాతీయ మహిళా అద్యక్షురాలు బోనగిరి అంజలి, ఉపాధ్యాక్షులు గణేష్, సెక్రటరీ నర్సయ్య, పిఆర్ఓ రాజు ఇంచార్జ్ డెవిడ్ సుజాత, లత, మని, రాజేష్, రవీందర్, ప్రవీణ్, విష్ణుకుమార్, రాజశేఖర్, బాబు, అరుణ్, తదితరులు పాల్గోన్నారు.

# నర్సంపేట వార్త

## ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో ప్రతిభ



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 16న ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సికింద్రబాద్ ఆధ్వర్యంలో సికింద్రబాద్ రైల్వే ఇండోర్ స్టేడియంలో ఎస్‌సి రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ రైలు నిలయంలో తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ 2022 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 800 మంది పాల్గొనగా ఇందులో గోదావరిఖనికి చెందిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్‌కు చెందిన 18 ంది విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. పి.కిరణ్మయి, టి.తోని, నిత్య, జి.సహర్ష, ఎన్.ఆదిత్య, జి.అంజలి, ప్రియ, ఎన్.ఆధ్యాశ్రీ, ఎ.వర్షిణి, ఎల్.వర్ధన్, టి.నవదీప్ రెడ్డి, ఎస్.అక్షయ, ఎ.అశ్వత్ తేజ, కె.సుస్రుత్, జి.అక్షయ్ పటేల్, సిహెచ్.శ్రీశాంత్ రెడ్డి, ఎ.ప్రజయ్ తమ ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారు. కాగా వీరిని ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆల్ ఇండియా గ్రాండ్ మాస్టర్ ఎ.శ్రీనివాసన్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సిహాన్, ఎస్.సంపత్ కుమార్, ఫౌండర్ రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ సిహాన్ కె.మొండయ్య, విశ్వ భారతి హైస్కూల్ చైర్మన్ యాదగిరి గౌడ్, సీనియర్ కోచ్ క్రాంతి కుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

## ఫ్యాక్స్ ద్వారానే వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



తంగళపల్లి, ప్రభాతవార్త

తంగళపల్లి మండల కేంద్రంలో గత ఆరు సంవత్సరాలుగా ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించడం మాతో సాధ్యం కాదని సిరిసిల్ల పిఏసిఎస్ ద్వారా నిర్వహించాలని సోమవారం తంగళపల్లి గ్రామానికి చెందిన మహిళా సమైక్య సంఘాల అధ్యక్షులు మరియు సిఎలు మరియు కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల ఫ్యాక్స్ కార్యాలయానికి వచ్చి ఫ్యాక్స్ వైస్ చైర్మన ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సిఈవో బుర్ర నరేష్‌లకు వినతిపత్రం ఇచ్చారు. దీనికి వైస్ చైర్మన్ స్పందించి ఇట్టి వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ తీర్మాణ కాపీని చైర్మన్ మరియు పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి అధికారుల ఆమోదంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులకు ఎలాంటిఇబ్బంది కలగకుండానిర్వహిస్తామని, రైతులు సహకరించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధితకుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లెకు చెందిన అర్‌ఎంపీ వైద్యుడు కోరె రమేష్ తల్లి వినోద ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వీరివెంట టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పీ కోఆప్షన్ రఫి, రామ్‌రెడ్డి, సాంబయ్య, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని, గ్రామపార్టీఅధ్యక్షులురాజేందర్, ఉపసర్పంచ్‌వీరన్న, సారయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఓంకార్ వర్ధంతి వేడుకలు



నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త

పదవులు ఉన్నా,లేకున్నా ప్రజలవెన్నంటే ఉన్న మద్దికాయ ఓంకార్ ప్రజాపోరాటాలకు మారుపేరుగా నిలిచాడని ఏఐకెఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దారపు రమేష్,ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కన్నం వెంకన్నలు అన్నారు.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ 14 వర్ధంతి వేడుకలు ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.అంగడిసెంటర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అవినీతిని ఎండగడుతూ నీతి నిజాయితిగా నిలబడి పేద ప్రజలకు అండగా ఉన్నాడన్నారు.నాడు నర్సంపేట ప్రాంతంలో రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించి భూ సామ్య పెతంధారి వ్యవస్థను అడుకున్నాడని అన్నారు.నర్సంపేట నుండి అసెంబ్లీ దాక ఎమ్మెల్యేగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు.అలాంటి మహోన్నతమైన వ్యక్తి ఆశయసాధనకోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహ్మద్‌రాజసాహెబ్,రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల వాగసుద,డివిజన్ సహాయకార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,కెశెట్టి సధానందం,దామ సాంబయ్య,హనుమాండ్ల రమేష్,బిందు,ఈర్ల రాజు,రతన్,జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళాలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం కోసం వరంగల్‌లోని ఎస్‌ఆర్ విద్యాలయాల అధినేత సుమతి వర్ధారెడ్డి 1.50లక్షల రూపాయలు ఖమ్మంపల్లి వాస్తువ్యులు, వరంగల్ నివాసంలో ఉంటున్న చంద్రుపట్ల రమణారెడ్డి 2లక్షల రూపాయల విరాళం, అలాగే తీర్థాల శ్రీనివాస్, తీర్థాల తిరుపతి, తీర్థాల ప్రశాంత్ ఆలయానికి కమాన్, మేయిన్ గేట్ నిర్మాణం కోసం విరాళాన్ని ప్రకటించారు. మర్రి చందనా (రాజేశ్వరీ) 21016 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## ఋణమాఫీ చేయాలంటూ కమీషనర్‌కు వినతి



చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త

రైతులకు సంభందించిన ఋణాలు లక్ష వరకు మాఫీ అయ్యేల చూడాలంటూ చెన్నారావుపేట సొసైటి చైర్యన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి డైరెక్టర్ మజ్జిగ రాంబాబులు వ్యవసాయశాఖ కమీషనర్ రఘునందన్ రావుకు వినవించుకున్నారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని సెక్రెటరీయోట్ కార్యాలయంలో సోమవారం కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు,ఋణమాఫీ ఆలస్యం కావడంవల్ల రైతులు ఎలా ఇబ్బందులు పడుతున్నారో కమీషనర్‌కు వివరించారు.ఇప్పటికే ఋణమాఫీ రూ.50 వేల వరకు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.రూ.75వేల నుండి లక్ష వరకు ఋణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను వేడుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పీసీసీ సభ్యులు



నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గంకు చెందిన ఇద్దరు పీసీసీ సభ్యులైన సొంటి రెడ్డిరంజిత్‌రెడ్డి, పెండెంరామానందులు కాంగ్రెస్ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేశారు. ఇందుకుగాను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి ప్రధాన అనుచరులైన ఇరువురు టీపీసీసీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వేశారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



నర్సంపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని లక్నెపెల్లి గ్రామశివారు శ్రీరాజరాజేశ్వర రైస్ మిల్లులో అక్రమంగా నిల్వచేసిన 20 కిట్వాల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.అందిన సమాచారం మేరకు మిల్లులో తనిఖీలు చేయగా రేషన్ బియ్యం స్వాదీనం చుసుకోవడం జరిగిందన్నారు.వీటివిలువ సుమారు రూ.60 వేలు ఉంటుందన్నారు.ఇందుకు బాద్యుడైనమిల్లు యజమానిపై కేసు నమెదుచేపినలుట్లు తెలిపారు.

## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం



గోదావరిఖని, ప్రభాతవార్త.

క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న కొసరి సతీష్‌కు గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసినట్లు రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు బొల్లం ఉమాశంకర్ తెలిపారు. ఆదివారం బాపూజీనగర్‌లోని కొసరి సతీష్ నివాసంకు వెళ్లి అతనికి 42500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. గాండ్ల కుల సభ్యుడు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడని సమాచారం తెలియగానే అతన్ని ఆదుకునేందుకు కుల సభ్యులు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ గాండ్ల సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి రమేష్, పెద్దపల్లి జిల్లా గాండ్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి సంగెం నగేష్, సతీష్, నర్మెట శేఖర్, భద్రయ్య, అనిశెట్టి శ్రీనివాస్, పోతునూరి శ్రీధర్, నునిగొండ రాధాక్రిష్ణ, జక్కం సత్యనారాయణ, లెక్కల శేఖరయ్య తదితరులున్నారు.

# నాడు ఉపాధ్యాయుడు.., నేడు పుస్తక రచయిత...

**ఆదర్శప్రాయుడు ఆ రిటైర్డు టీచర్**

**క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న వైనం**

**30 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మందిని**

**ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన సూరయ్య పంతులు**

**దుర్గం మల్లయ్య వెల్ఫేర్ పేరున సామాజిక కార్యక్రమాలు**

*ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :*

అతనొక సామాన్య కుటుంబంలో పుట్టిన అసాధారణ వ్యక్తి... నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినప్పటికీ క్రమశిక్షణలో ఆయనకాయనే సాటి... క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనే సిద్ధాంతాన్ని నమ్మిన మంచి మనిషి... తన ఉద్యోగం పదవీ విరమణ పొందినప్పటికీ సమాజ హితానికి పాటు పడుతున్న గొప్ప వ్యక్తి... తన కమ్యూనిటీలో చదువుకున్న వారు అతి తక్కువగా ఉన్నప్పటికీ తాను ఉన్నత చదువులు చదివి పదవీ విరమణ అనంతరం ఆంగ్లంలో డాక్టరేట్ పట్టా తీసుకున్న ఆయన ఎవరో కాదు రిటైర్డు టీచర్ డా. సూరయ్య పంతులు. అతనిపై ఈ వారం ప్రభాతవార్త ప్రత్యేక కథనం.., వివరాలలోకి వెళితే ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన దుర్గం మల్లయ్య పోషమ్మ దంపతులకు పుట్టిన ప్రథమ సంతానం సూరయ్య సార్. చిన్ననాటి నుండి కూలీ నాలీ చేసుకుంటూ కష్టపడి చదువుకున్నారు. స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు, నల్లగుంట హైస్కూలులో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు, ములుగు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్, హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో గణితంలో డిగ్రీ పూర్తిచేసి మధురై కామరాజు యూనివర్శిటీలో ఎం.ఎ ఆంగ్లంలో పట్టా పొందారు. రిటైర్డు అయినాక మహాత్మ గాంధీ కాశీ విద్యాపీఠ్ వారణాసి యూనివర్శిటీలో ఇంగ్లీషులో పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ అందించి అభినందించారు. 1989 వ సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా (ఎస్జీటి) విధుల్లో చేరి స్కూల్ అసిస్టెంట్‌గా, గెజిటెడ్ హెడ్మాష్టర్‌గా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. పిఎస్ కొడిశలకుంట, పిఎస్ సీతారాంపూర్, పిఎస్ లక్ష్మీదేవిపేటలో సుధీర్ఘ కాలంగా పనిచేశారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో పదోన్నతి రావడంతో ములుగు మండలంలోని దేవగిరిపట్నం హైస్కూల్ లో విధులు నిర్వహించారు. అక్కడి నుండి పాలంపేట హైస్కూల్‌కు బదిలీ పై వెళ్లారు. పాలంపేటలో పనిచేస్తున్న క్రమంలో గెజిటెడ్ హెడ్మాష్టర్‌గా పదోన్నతి పొందారు. అక్కడి నుండి తన స్వగ్రామం లక్ష్మీదేవిపేటకు బదిలీపై వచ్చి గెజిటెడ్ హెడ్మాష్టర్‌గా 8 సంవత్సరాలు ఎంతో సమర్థవంతంగా పనిచేశారు. తన 30 ఏళ్ల సర్వీసులో వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారికి మంచి భవిష్యత్తును అందించారు. తన సర్వీసులో ఎలాంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారుల మన్ననలు పొందారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న సూరయ్య పంతులు నిత్యం విద్యార్థులతో మమేకమై ఉంటూ వారిని చదువుపట్ల ప్రోత్సహించేవారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంతో పాటు పాఠశాలల్లో విద్యావ్యవస్థను పటిష్ట పరిచేందుకు గాను 2018 లో టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేశారు.

**రిటైర్ అయ్యాక రచయితగా, సమాజ సేవకునిగా సూరయ్య సార్...**

రిటైర్డు టీచర్ దుర్గం సూరయ్య పదవీ విరమణ పొందాక రచయితగా మారడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తన తండ్రి దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ పేరుతో నిరుపేదలకు గంజి కేంద్రాలు, గొత్తి కోయ గిరిజనులకు బట్టలు పంపిణీ, విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ, తాను రచించిన ఇంగ్లీషు గ్రామర్, రామప్ప టెంపుల్ చరిత్ర వంటి పుస్తకాలను పలువురికి అంజేశారు. సాహిత్యం, ఎడ్యుకేషనల్ సేవలు చేస్తూ ఎంతో మందిని ప్రోత్సహిస్తున్నారు. ఇంగ్లీషు భాషా పట్ల మొదటి నుండి మక్కువ ఉండటంతో గణితంతో పాటు ఇంగ్లీషులో మంచి ప్రావీణ్య పొందారు. విద్యా బోధనలో తనకంటూ ఒక గుర్తింపు పొంది ఎంతో మంది విద్యార్థులకు ఆంగ్లం, గణితంలో విజ్ఞానం అందించారు. ప్రస్తుతం ఇంగ్లీషు ఫొనెటిక్స్ పై పుస్తకం రచించగా ప్రింటింగ్ పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉంది. గ్రామంలో కుల వృత్తులు చేసుకునే వారిని వారికి అవసరమైన సహాయం అందించి వారికి ఆసరాగా ఉంటున్నారు. సమాజంలో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. సూరయ్య సార్ చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం విద్యాశాఖ తరపున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుతో, ప్రతిష్టాత్మకమైన జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు ఇచ్చి సత్కరించారు.









## ఆయిల్ ఫాం సాగుపై ఉద్యానవన శాఖ అవగాహన

**అశ్వరావుపేటలో ఆయిల్ ఫాం తోటల పరిశీలన**

**రైతులు తోటల సాగులో మెళకువలు నేర్చుకోవాలి**

**రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ బుచ్చయ్య**

*ములుగు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :*

ఫామాయిల్ తోటల సాగులో మెళకువలను రైతులు నేర్చుకోవాలని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య అన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు బంధు ములుగు జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య పర్యవేక్షణలో ములుగు డివిజన్ ఆత్మ చైర్మన్ చంద చక్రపాణి, ఏటూరున ాగారం ఆత్మ చైర్మన్‌తో పాటు రైతులను అశ్వారావుపేట ప్రాంతంలోని పామాయిల్ తోటలకు తీసుకెళ్లి వాటి సాగు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, రైతు బంధు, రైతు బీమా, పంట రుణమాఫీ చేసి రైతులకు మేలు చేస్తున్నారని తెలిపారు. పామాయిల్ తోటల సాగుపై రైతులకు మెళకువలు నేర్పేందుకు ఈ ట్రిప్‌కు తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఐదు మండలాల రైతులు ఉత్సాహంగా పాల్గొనగా ఆయిల్ ఫెడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర ఉత్తమ రైతు ఉమామహేశ్వర్‌రావు సలహాలు సూచనలు ఇచ్చారు. ఉద్యానవన శాఖ హెచ్.ఓ వేణుమాధవ్ సబ్సిడీ ఆయిల్ కంపెనీ వివరాలు, పామాయిల్ మొక్కలు నాటే విధానం, ఎరువుల వాడకం సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్‌లు, రైతులు, హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్17,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ముత్తారం ప్రభుత్వ పాఠశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సోమవారం నాడు ఏకరూప దుస్తులుపంపిణీ ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మీ హాజరైయ్యారు ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించుకోని విద్యార్థులు విద్యలో రాణించాలని మంచి ఫలితాలాలతో తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావలన్నారు ఈ మారుమూల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు కారం రాంబాబు,కార్యదర్శి ఇర్ప కోటేష్ తదితరులు పాల్గోన్నారు.






## రోడ్లు మరమత్తు చేయాలని దర్న

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్17,ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా మరమత్తులకు గురి అయిన ప్రదాన రహదారిని బాగుచేయాలని స్దానిక అంబెద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో సోమవారం నాడు రోడ్డుపై దర్న నిర్వహించారు ఈసందర్భంగా సోసైటీ



అద్యక్షుడు చిడెం మొహన్‌రావు ఈమాట్లాడుతూ రోడ్లు మొత్తం ద్వంసం అయిన ప్రభుత్వం మరమత్తులు చేపట్టడంలేదు అని అధిక ఇసుకరీచ్‌లు మంజూరు చేసి రహదారలు ద్వంసం అయిన మరమత్తులు విషయంలో పట్టించుకోవడంలేదు అన్నారు రహదారిపై దుమ్మదూళి లేగుస్తున్న పంచాయతీ అధికారులు కనీసం రహారిపై వాటరింగ్ చేయకపోవడతో ప్రజలు ఇబ్బందికి గురి అవుతున్నారు అని ఇప్పటికైన అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు సుమారు గంటపాటు దర్న నిర్వహించడంతో ప్రదానరహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడింది ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపిటీసిలు సీతాదేవి,గార్లపాటి రవి,అకుల శ్రీను,మద్దూకూరి అనిల్,చిట్టెం సాయికుమార్,ఇస్మాయిల్ పాల్గోన్నారు.

## సర్వేచేసిన వెంటనే హక్కుపత్రాలు ఇవ్వాలి

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

యేండ్ల తరబడి పోడును సాగుచేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్న పోడుసాగుదారుల భూములను సర్వేచేసిన వెంటనే తగుహక్కు పత్రాలను అందించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాద్యక్షులు భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. సంఘం మండల కమిటి ఆద్వర్యంలో సోమవారం సర్వేచేస్తున్న భూములను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సాగురైతులకు హక్కుపత్రాలతో పాటు కరెంట్‌బోరు సౌకర్యం, రైతుబంధు, భీమా పథకాలను ప్రభుత్వం కల్పించి అమలు చేయాలని కోరారు. సాగుదారురైతు మరణిస్తే సర్వే ఆపకుండా కుటుంబంలోని భార్య, గాని కుమారుల సంతకాలు వివరాలు తీసుకొని సర్వే చేపట్టాలని, 2005 డిసెంబర్13 నాటికి18సం.రాలు నిండిన వారికే హక్కు పత్రాలు ఇవ్వడం నిబంధన కాకుండా సర్వేనాటికి 18సం.రాలు నిండిన ప్రతిరైతుకు హక్కుపత్రాలను అందించాలని డిమాండ్ చేశారు. కోట్యానాయక్ తండాలో పోడును సాగుచేసుకుంటున్న రైతులకు రెవిన్యూ పత్రాలు ఉన్నాయని, రెవిన్యూ పట్టాలున్న రైతుకలు ఫారెస్ట్ పరిధిలో హక్కుపత్రాలను ఇవ్వాలని ప్రభుత్వం కుట్రలు చేయకుండా వారికి రెవిన్యూ పత్రాలనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు భూక్య పూల్‌సింగ్, లకావత్‌శ్రీను, రవి, శంకర్, తదితరులున్నారు.



# నేడు జనగామ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్

**జనగామ, అక్టోబరు 17, ప్రభాతవార్త:** జనగామ జిల్లాస్థాయి అథ్లెటిక్ సెలక్షన్స్ ఈనెల 18 మంగళవారం రోజు స్థానిక మినీస్టేడియం ధర్మకంచలో జరుగుతాయని జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణగౌడ్, కార్యదర్శి గంగిశెట్టి మనోజ్‌కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన వారు ఈనెల 22,23వ తేదీలలో హన్మకొండలోని జవహర్‌లాల్ స్టేడియంలో జరిగే ఎనిమిదవ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 18న ఉదయం 9గంటలకు స్థానిక ధర్మకంచలోని మినీస్టేడియంకు జనన ధ్రువీకరణపత్రం లేదా పదవ తరగతి మెమో తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అండర్14సంవత్సరాల బాలబాలికలు 2008,నవంబరు 16 నుంచి 2010, నవంబరు 15మధ్య జన్మించి ఉండాలని, అండర్ 16బాలబాలికలు 2006, నవంబరు 16నుంచి 2010,నవంబరు 15 మధ్య జన్మించి ఉండాలని, అండర్ 18సంవత్సరాల బాలబాలికలు 2002, నవంబరు 16నుంచి 2004,నవంబరు 15 మధ్య జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులకు పోటీలు 14సంవత్సరాలలోపు బాలబాలికలకు 60మీటర్లు, 600మీటర్లు పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ త్రోలలో పోటీలు ఉంటాయని, 16సంవత్సరాల విభాగంలోని బాలబాలికలకు 100మీటర్స్, 300మీటర్స్, 800మీటర్స్, 2000మీటర్స్ పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌త్రో, డిస్కస్ త్రోలలో పోటీలు ఉంటాయని తెలిపారు. 18సంవత్సరాల విభాగంలోని బాలబాలికలకు 100మీటర్స్, 200మీటర్స్, 400మీటర్స్, 800మీటర్స్, 1500మీటర్స్, 3వేల మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌త్రో, డిస్కస్‌త్రోలలో పోటీలు ఉండునని, 20సంవత్సరాల లోపు బాలబాలికలకు 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు,800మీటర్లు,1500మీటర్లు, 5వేల మీటర్ల, పదివేల మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌త్రో, డిస్కస్‌త్రో లలో పోటీలు ఉండునని తెలిపారు. మరిన్ని వివరాలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్‌సెక్రటరీ వంచ చంద్రశేఖర్‌రెడ్డి సెల్‌నెం.7799552233 సంప్రదించాలన్నారు.

## ఆరోగ్యం సహకరించకున్నా
# నియోజక వర్గం కోసం కృషి చేస్తా
### సీరోలు మండల కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**కురవి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** డోర్నకల్ నియోజక వర్గ ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని అయినా నా ఆరోగ్యం సహకరించనప్పటికీ నా మనసంతా నియోజక వర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసమే ఉంటుందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సీరోలు గ్రామం నూతనంగా మండల కేంద్రం అయిన సందర్భంగా తహశీల్ధార్ కార్యాలయాన్ని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ కె. శశాంక, మాజీ శాసన మండలి సభ్యులు వెడెల్లి వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ కవిత మాట్లాడుతూ సీరోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటుచేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతోనే సాధ్యమైందని ప్రజల మద్దతు ఎప్పటికీ ఉండాలని కోరారు. ఈ సందర్భంగా నూతన తహశీల్ధార్‌గా విజయ్ కుమార్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొముర్య, ఎంపీపిలు గుగులోతు పద్మావతి, ధరంసోత్ బాలు నాయక్, జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బజ్జూరి ఉమ, సర్పంచ్ శ్యామల రంగమ్మ, ఎంపీటీసి తేజావత్ బోజ్యానాయక్, నాయకులు డిఎస్ రవిచంద్ర, బజ్జూరి పిచ్చి రెడ్డి, రవి నాయక్,పెద్ది వెంకన్న గౌడ్, పాల్గొన్నారు.

# ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు
### జిల్లా ఆహార భద్రత అధికారి వేణుగోపాల్

**తొర్రూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

హోటళ్లలో, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లో కల్తీ ఆహార పదార్ధాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రత అధికారి వేణుగోపాల్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఆహార భద్రత కమీషనర్, ఐపిఎం డైరెక్టర్ ఆదేశాల మేరకు పలు దుకాణాలు, మిఠాయి కేంద్రాలు, బిర్యాని సెంటర్లు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర ఇంచార్జి డా॥ వింజమూరి సుధాకర్‌తో కలిసి తనఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్యం తీసుకునే ఆహార పదార్ధాల్లో (పాలు, పండ్లు, నెయ్యి, మసాలా దినుసుల్లో) కల్తీ నానాటికి పెరిగిపోతుందన్నారు. ఆహార



కల్తీని నిరోధించేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకవేళ కల్తీ జరిగిందని అనుమానం వస్తే టోల్‌ఫ్రీ నెం.040-21111111 సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలో సిబ్బంది బాదావత్ నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీమా సదుపాయంను సద్వినియోగం చేసుకోవాలి
### రూ.399తో రూ. 10 లక్షల ప్రమాద భీమా
### అవగాహన సదస్సులో హన్మకొండ పోస్టల్ సూపరెండెంట్ బి నందా



**గణపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

తపాల శాఖ సరికొత్త పథకంను అమలుకు శ్రీకారం చుట్టిందని హన్మకొండ డివిజన్ పోస్టల్ సూపరెండెంట్ బి నందా అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ సబ్ పోస్టాఫీస్‌లో సోమవారం గ్రామీణ తపాల ఉద్యోగులకు ప్రమాద భీమాపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఎస్పీ నందా మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనం కలిగించే విధంగా ఒక కొత్త ప్రమాద భీమాను తపాల శాఖ అమలు చేస్తుందన్నారు. కేవలం రూ. 399 చెల్లించటం ద్వారా ఏడాది పాటు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల చెల్లించటం జరుగుతుందని, అనారోగ్యం భారిన పడితే ఆరోగ్య భీమా ఆసుపత్రి ఖర్చులను చెల్లిస్తుందని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు పాక్షికంగా వైకల్యం, లేదా శాశ్వత వైకల్యం పొందవచ్చు లేదా ఆ వ్యక్తి మరణిస్తే వ్యక్తిగత భీమా ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం తపాల శాఖ ప్రమాద భీమాను గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరుతో కొత్త పథకంను ఇటీవల ప్రారంభించిందని, ఏడాదికి రూ. 399 చెల్లిస్తే రూ. 10 లక్షల భీమా వర్తిస్తుందని, ఈ పథకంలో చేరే వారు తప్పకుండా పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపిపిబి) ద్వారా చెల్లించాల్సి ఉంటుందని, తక్కువ ప్రీమియంతో అనేక ప్రయోజనాలు కల్పించినందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ తన కస్టమర్లకు గ్రూప్ యాక్సిడెంట్ భీమా పాలసీని అందిస్తోందని, 18 నుండి 65 ఏళ్ల మధ్యలో వయస్సు కలిగిన వారు ఈ భీమా పాలసీ తీసుకోవచ్చని, ఆదార్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ పాలసీని తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాదంలో మరణించినా, శాశ్వత వైకల్యం ఏర్పడినా అవయవాలు కోల్పోయినా రూ. 10 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం జరిగి పాలసీ తీసుకున్న వ్యక్తి వైద్యం కోసం ఆసుపత్రిలో చేరితే ఐపిడి కింద రూ. 60 వేలు, ఔట్ పేషెంట్‌కు రూ. 30 వేలు చెల్లిస్తారని, విద్య ప్రయోజనాలకు గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసుములో 10 శాతం లేదా రూ. లక్ష వరకు పొందవచ్చని వెల్లడించారు. కుటుంబ ప్రయోజనాలకు రూ. 25 వేలు, అంత్యక్రియలకు రూ. 5 వేలు అందిస్తారని, ఈ పథకంలో మరో ఐచ్చికం కింద ఏడాదికి రూ.299 చెల్లిస్తే మృతి, పక్షవాతం, వైకల్యం, వైద్య ఖర్చుల కోసం నిభందనల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు చెల్లించటం జరుగుతుందని వివరించారు. ఈ పథకం పట్ల గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించటం ద్వారా అనేక మంది పాలసీని తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని, ఈ పాలసీని చేసి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందా వివరించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్, తపాల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పల్లె రాజిరెడ్డి అబ్దుల్ కలాం లైఫ్‌సేవర్ అవార్డు



**జఫర్‌గడ్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన స్వచ్ఛంద సేవ ప్రతినిధి పల్లెరాజిరెడ్డి అబ్దుల్ కలాం సేవ అవార్డును అందుకున్నారు. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ వరంగల్‌జిల్లా అధ్యక్షులు పల్లెరాజిరెడ్డి అవార్డును అందుకున్నారు. ఆపద సమయంలో రక్తదానం చేయడంతోపాటు రక్తదానంపై ఇతరులను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషించారు. అబ్దుల్‌కలాం ఫౌండేషన్ చైర్మన్ దేవునూరి ఆనంద్, సామాజికవేత్తల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డుతో ప్రజలకు మరింత సేవ చేయడం జరుగుతుందన్నారు.

## ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు
# నివారణ చర్యలు తీసుకోవాలి
### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు నివారణ చర్యలు ప్రణాళికాబద్దంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన టాస్క్‌ఫోర్సు సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వైద్యారోగ్య శాఖాధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫైలేరియా (బోదకాలు) కేసులు అధికంగా ఉన్న గ్రామాలను, పట్టణాలలోని వార్డులను గుర్తించి నివారణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 20 నుండి 22 వరకు ఫైలేరియా నివారణ కొరకు ఉచిత మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని అందులో భాగంగానే స్వయం సహాయక సంఘాలను కూడా భాగస్వాములను చేసి విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్‌రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ హై, జిల్లా సంక్షేమ శాఖాధికారి నర్మద, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి నర్సింహ స్వామి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఛత్రునాయక్, డిప్యూటీ వైద్యాధికారి అంబరీష, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ సుధీర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులపై స్పందించాలి
### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

**మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజావాణి ద్వారా విన్నవించుకున్న ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ శాఖల అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బల్దియా ప్రజావాణిలో ప్రజల నుండి వెల్లువెత్తిన వినతులు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ మహానగరంలో సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ పి. ప్రావీణ్య ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించడం జరిగింది. ఫిర్యాదుల వివరాల్లోకి వెళితే ఇంజనీరింగ్ విభాగం 20, మంచినీటి సరఫరా విభాగం 7, టౌన్ ప్లానింగ్ విభాగం 28, పన్నుల విభాగం 13, ప్రజారోగ్య విభాగం 3, ఉద్యానవన విభాగం 2, మొత్తం 73 విభాగాల వారిగా అధికారులు ప్రజల నుంచి అందుకున్న వినతుల వివరాలను వెల్లడించారు. ప్రతి సోమవారం బల్దియా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజావాణిలో ప్రజలనుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజలు ఆశించిన స్థాయిలో పరిష్కారాలు చూపడం లేదని ముఖ్యంగా ఫిర్యాదులు చేసిన సమస్యలను మరల ఆ సమస్యలపై ఫిర్యాదు చేస్తున్న ఫలితం మాత్రం శూన్యమని సమస్యలపై ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదించగా వారు కాలయాపనతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే వాదనలు ప్రజల్లోనే స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగర కమీషనర్, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సంబంధిత బల్దియా అధికారులకు వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై అధికారులను సంప్రదిస్తున్నటువంటి ప్రజలకు త్వరగా సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు రవీందర్ యాదవ్, అనిసుర్ రషీద్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమీషనర్ జోనా ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ పలు విబాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్య భర్తల పంచాయతీలు భూమి పంచాయితీలో జమనత్ చేస్తు కఠిన చర్యలు

**-ఎస్సై జే. పరమేష్**

ఎల్కతుర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న భార్యభర్తల పంచాయితీలు తదితర పంచాయితీలో ఫిర్యాదుదారులపై పెద్దమనుషులు డిపాజిట్ చేయమని ఒత్తిడి చేస్తే తగు చర్యలు ఉంటాయని ఎల్కతుర్తి ఎస్సై జే. పరమేష్ ఈ సందర్భంగా అన్నారు. వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పంచాయితీలకు సెటిల్‌మెంట్లకు గ్యాంగ్ ఉన్నట్లు సమాచారం అందిందని వసూళ్లకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. వడ్డీ వ్యాపారులు భూములు గెట్టు పంచాయితీ సివిల్ మ్యాటర్ కాబట్టి, కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలన్నారు. ఫిర్యాదు దారులను ఒత్తిడి చేసి డబ్బులు వసూళ్లు చేస్తే చట్టం పరిధిలోకి తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. అలాగే గ్రామాల్లో విద్యార్థులు మత్తు పానియాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు క ష్టపడి ఇష్టంగా చదువాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని అంబర్ ప్యాకెట్లు, మత్తు పానియాలు, గంజాయి తదితర ప్రభుత్వ నిషేదిత వాటిపై గ్రామాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆపద సమయంలో 100కు ఫోన్ చేసి ఆపద నుంచి రక్షించుకోవాలని ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జే. పరమేష్ ఈ సందర్భంగా అన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీయము

సంగెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త




ఇన్నర్ వీల్ క్లబ్ సేవలు ఎంతో ప్రశంసనీయమని మొండ్రాయి గ్రామ సర్పంచ్ మేరుగు మల్లేశం, కితాబిచ్చారు. సంగెం మండలంలోని మొండ్రాయి, గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించడానికి వరంగల్ జిల్లా ఇన్నర్‌వీల్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో రూ. 8వేల విలువైన విద్యార్థుల ప్రతిబ పఠనావళి ఇతర సాంస్కృతిక ప్రోగ్రాముల కోసం మైక్‌స్చెటీ సంస్థ వారు ఇన్నర్‌వీల్ క్లబ్ ముఖ్య ప్రతినిధి సమితి నాయకుడు చేతుల మీదుగా పాఠవాల ప్రధానోపాధ్యాయులు, పద్మజకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ మల్లేశం, మాట్లాడుతూ ఇన్నర్‌వీల్‌క్లబ్ సంస్థ సేవాదృక్పథమే పరమావధిగా భావిస్తూ సమాజ సేవలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ముఖ్య ప్రతినిధి సుమితి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు వారి కావాల్సిన సదుపాయాలు, మారుమూల గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన పరికరాలు ఆయా పాఠశాలలకు కావాల్సిన సదుపాయాలు, సమకూర్చడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ రాణి మొగిలి, క్లబ్ మెంబర్స్ డాక్టర్ కస్తూరి ప్రమీలా, కే.లలితాదేవి, ఏవి సుభద్ర ఉపాధ్యాయులు సుజాత, కమరున్నీసాబేగం గ్రామ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**-కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు రాయిడి జీవన్‌రెడ్డి**

నడికూడ,ప్రభాతవార్త:

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏరా ్పటు చేయాలని నడికూడ మండల కాంగ్రేస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాయిడి జీవన రెడ్డి అన్నారు. పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఉన్నా అవి పని చేయడం లేదని కేవలం అలంకారప్రాయంగానే మారాయన్నారు. నేరాలను దొంగతనాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతాయని అధికారులు పట్టించుకోవాలన్నారు. దాతలు కూడా ముందుకు రావాలని ప్రతీ గ్రామంలో కెమెరాలు ఏర్పాటుకు చేసుకోవాలని కోరారు. అలాగే కంఠాత్మకూర్ గ్రామంలో సీసీ కెమెరాలు పని చేయడం లేదని ఏర్పాటుకు కృషి చేయాలని గ్రామ సర్పంచ్‌కు గ్రామ కార్యదర్శికి వినతి చేసుకున్నట్లు ఆయన తెలిపారు .గ్రామ సభలో కూడా ఈ విషయం తెలిపినప్పటికీ ఎలాంటి స్పందన లేదని గ్రామ పంచాయతీ నిదుల నుండి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో దాతలు కూడా ముందుకు రావాలన్నారు.



## నడికూడలో ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు గ్రామ సర్పంచ్ ఊర రవిందర్ రావు ప్రారంభించారు..ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ నడికూడ మండల కేంద్రంలో మేయిన్ రోడ్డు రెండవ వైపు రోడ్డు విస్తరణ పనులు ప్రారంబించడం జరిగిందన్నారు.






## విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహణ సదస్సు

ఖిలావరంగల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త




రంగసాయిపేటలో జూనియర్ కాలేజీలో సోమవారం ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహణ కలిగించిన వరంగల్ ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ పూర్ణచంద్రారెడ్డి దైనందిన జీవితంలో ప్రతి రోజు కాలేజీకి వచ్చే విద్యార్థినీ విద్యార్థులు బైక్‌పై కాలేజీకి వస్తున్న క్రమంలో కాలేజీ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని విద్యార్థులకు హితబోధ చేశారు. విధిగా హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడ్‌లో ప్రయాణించరాదని సిగ్నల్ జంప్‌లు చేయరాదని రాంగ్ రూట్‌లో ప్రయాణించి ప్రాణాల మీదకు తెర్చుకోరాదని క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోరాదని హితపదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి విద్యార్థిని విద్యార్థులు ఎన్‌సీసీ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లబెల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడి బీజేపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని బీజేపీ వరంగల్ జిలా్ల కార్యదర్శి , నల్లబెల్లి మండల ఇంచార్జీ రేసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద గల అంబేద్కర్ సెంటర్‌లో రైతుల ఖాతాల్లో 64 వేల కోట్లను జమ చేసిన సందర్భంగా మోడీ చిత్ర పటానికి బీజేపీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి వల్ల రమేష్, నాయకులు మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, బచ్చు వెంకటేశ్వర్లు, పరిపాటి సాయికిరణ్, కరణ్‌కుమార్, పెండ్లి రాకేష్, నానబోయిన రాజ్‌కుమార్, యాకుబ్‌పాష, శివకుమార్, నాగరాజు, శ్రీనివాస్, సాంబయ్యచారి, యాదగిరి, గణేష్, సారంగం పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటియు) జిల్లా కమిటీ ఏకగ్రీవంగా సోమవారం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షురాలుగా క్యాతం విజయ, ప్రధాన కార్యదర్శిగా మెట్టుకొండ లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలుగా రమ, నాగలత, రమక్క, సహాయ కార్యదర్శులుగా శైలజ, సారక్క, రాధ, వినోద, కోశాధికారిగా తిరుమల ఎన్నికైనట్లు సీఐటియు రాష్ట్ర నాయకులు బందు సాయిలు, జిల్లా నాయకులు చెన్నూరిరమేష్ తెలిపారు.

# జనగామ వార్త

## తపాల శాఖలో తక్కువ ప్రీమియం.. ఎక్కువ బీమాసౌకర్యం

*జనగామ టౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

తపాలశాఖలో రూ.399లకే రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు జనగామ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మూల రమాదేవి తెలిపారు. జనగామ హెడ్‌పోస్టాఫీస్ కార్యాలయంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తపాల శాఖ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా నిర్వహిస్తున్న ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఒక్కరు అతి తక్కువ ప్రీమియానికే రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొంది తమ కుటుంబానికి రక్షణగా నిలువాలన్నారు. 18సంవత్సరాలు నుంచి 65సంవత్సరాల వయసు గల వారు ఈ పాలసీకి అర్హులు అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షలు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.10లక్షలు, ప్రమాదవశాత్తు పక్షవాతం కవరేజి పదిలక్షల బీమా వర్తించనున్నట్లు తెలిపారు. ప్రపమాదాలకు గురైనప్పుడు ఇన్‌పేషెంట్ వైద్యఖర్చులు రూ.60వేలు లేదా వాస్తవ క్లెయిమ్ ఏది తక్కువ అయితే అది ప్రమాదాలకు గురైనప్పుడు ఔట్‌పేషెంట్ వైద్యఖర్చులు 30వేల వరకు ఏది వాస్తవ క్లెయిమ్ ఏది తక్కువ అయితే అది లభించనుందన్నారు. విద్యా ప్రయోజనం గరిష్టంగా అర్హత ఉన్న ఇద్దరు పిల్లలకు ఒకలక్ష రూపాయలు లేదా అసలు ఖర్చు ఏది తక్కువ అయితే అది వర్తిసు ందని ఈసందర్భంగా తెలియచేశారు.



## కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధిగా జీడికంటి రాజు

*రఘునాథపల్లి,అక్టోబరు 17, ప్రభాతవార్త:*

కాంగ్రెస్‌పార్టీ రఘునాథపల్లి మండల అధికార ప్రతినిధిగా జీడికంటి రాజు నియామకం అయ్యారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు జీడికంటి రాజును మండల అధికార ప్రతినిధిగా నియమించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్‌పార్టీ మండల అధికార ప్రతినిధిగా నియమించినందుకు కాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పీసీసీ సభ్యురాలు సింగపురం ఇందిర పీసీసీ సభ్యులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి, నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్‌యాదవ్, ముప్పిడి శ్రీధర్, అల్లిబిల్లి కృష్ణ, గుగులోతు కొమురెల్లి, అంజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభం

*లింగాలఘణపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జనగామ జిల్లా పటేల్‌గూడెంలో ప్రధానమంత్రి కిసాన్ కేంద్రాల ప్రారంభోత్సవానికి జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్‌కుమార్, జిల్లా మేనేజర్ శ్రీధర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఈ ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలలో కోరమాండల్ బృంం మద్దతుతో సరైన సమయంలో భూసార పరీక్ష, సరైన ఎరువుల దరఖాస్తు, సరైన మోతాదుల సౌకర్యాన్ని పొందుతారని, మంచి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాల సహాయంతో మంచి వ్యవసాయ పద్ధతులను ఎక్కడ కొనుగోలు చేయాలో కోరమాండల్ బృందం రైతులకు సలహా ఇస్తుంది. రైతులకు సహాయం చేస్తున్న ప్రభుత్వం పథకాల సమాచారం కూడా రైతులకు అందుతుంది. ఈ ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రంలు రిటైలర్లు అండ్ రైతుల సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమాల కోసం కేవీకెలు, ఎఆర్‌ఎస్‌ల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలను ఆహ్వానిస్తాయి. ఈ కార్యక్రమంలో ఎంఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో శ్రీనివాస్, స్థానిక డీలర్లు శ్రీధర్, కంపెనీ వ్యవసాయశాస్త్రవేత్త వెంకన్న, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థిని పై చదువులకు ఎంపీపీ ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన మారపాక జ్యోతిక హైదరాబాద్‌లోని జెఎన్‌టీయులో బ్యాచులర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పూర్తిచేసుకుని



మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చదువుకోవడం కోసం కోల్‌కత్తాలోని విశ్వభారతి సెంట్రల్ యూనివర్శిటీలో ర్యాంక్ సాధించడం జరిగింది. కాగా, పై చదువుల నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో జ్యోతి స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లసుధీర్‌రెడ్డిని కలిసి తన పరిస్థితిని వివరించడం జరిగింది. విద్యార్థిని ఆర్థిక ఇబ్బంది గమనించి వెంటనే స్పందించిన వైస్‌ఎంపీపీ సదరు విద్యార్థినికి సోమవారం రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఇలాగే పై చదువులు చదివి ఉన్నతస్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు గ్రామానికి మంచిపేరు తీసుకరావాలని వైస్‌ఎంపీపీ విద్యార్థినికి సూచించారు.

## ఇప్పగూడెం జీపీలో ఇన్‌చార్జి ఎంపీడీవో విచారణ

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

మండలంలోని ఇప్పగూడెం గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేశాడని అదేవిధంగా సద్దుల బతుకమ్మ పండుగ రోజున ఉద్దేశ పూర్వకంగా కరెంటు తీయించాడని ఆరోపిస్తూ విచారణ జరిపించి ఇన్‌చార్జి సర్పంచ్‌పై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీటీసీ, వార్డుసభ్యులు ఇటీవల జనగామ కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ మండల ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ సోమవారం ఇప్పగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో విద్యుత్ అధికారుల, ఇన్‌చార్జి సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యుల వాగ్మూలాలు తీసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కృష్ణ మాట్లాడుతూ తీసుకున్న వాంగ్మూలాల ప్రకారం విచారణ చేయడం జరుగుతుందన్నారు. విచారణ చేసిన తరువాత నివేదికను కలెక్టర్‌కు అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్‌జక్కుల పరుశరాములు, ఉపసర్పంచ్ పోకల లక్ష్మీనర్సయ్య, ఎంపీటీసీ గండి విజయలక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డుసభ్యులు, లైన్ ఇన్‌స్పెక్టర్ కొమురయ్య, లైన్‌మెన్ సాయిబాబా, పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న సింగపురం ఇందిర

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

గాంధీభవన్‌లో సోమవారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నికలుజరిగాయి. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యురాలు సింగపురం ఇందిర తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.



## సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*లింగాలఘణపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త:*

సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, అనేక దశాబ్దాలుగా పేదల బతుకులు మార్చడంలో ప్రభుత్వాలు కావాలనే మోసం చేస్తూ వస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, అంధ్యక్షులు సింగారపు రమేష్ అన్నారు. సోమవారం లింగాలఘణపురం మండలంలో మహాసభ స్థానిక కల్లుగీత కార్మిక కమ్యునిటి హాల్‌లో సందేశంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకట్రాజం, సింగారపు రమేష్ మాటా ్లడుతూ గ్రామీణ పేదల మౌళిక సమస్యలైన సాగుభూమి, విద్య,వైద్యం వంటి సమస్యలను తీర్చకుండా వారి బతుకులు మార్చలేమన్నారు. పాలకవర్గాలు కావాలనే మౌళిక సమస్యలు పరిష్కారం చేయవని ఆరోపించారు. కనీసం సంక్షేమ పథకాల వరకైనా అవి ఇచ్చిన హామీలనైనా నెరవేర్చుకోవడం కోసం ప్రయత్నం చేయట్లేదని విమర్శించారు. పేదలు సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నింటిని వెలికి తీసి పేదలకు ఇండ్ల స్థలాలుగా సాగుభూములుగా ఇవ్వాలని ఈసందర్భంగా మహాసభ తీర్మానం చేసింది. ఈ తీర్మానాల అమలుకోసం రాబోయే రోజుల్లో పోరాటాలు చేయడానికి కార్యాచరణ రూపొందించిందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, అధ్యక్షులు తోటి దేవదానం, రైతుసంఘం మండల అధ్యక్షులు బొడ్డు కరుణాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడులో ఎమ్మెల్యే రాజయ్య ప్రచారం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మునుగోడు నియోజకవర్గంలోని మ ర్రిగూడ మండలం రామాపురం గ్రామంలో టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్‌తో కలిసి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం భారీ ర్యాలీతో డప్పుకళాకారులు, బతుకమ్మలతో ఊరేగింపులో భాగంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ నామాల బుచ్చయ్య, జిల్లా నాయకులు బిర్రు మధు, రఘునాథపల్లి మండల ప్రధానకార్యదర్శి మున్సిపల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లి శివారులో గల భూములకు పట్టాలు ఇప్పించాలి

**-నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రం**

**-కాస్తు, కబ్జాలో ఉన్న వారిని గుర్తించి న్యాయం చేయాలి**

**-కాటారం మండలకేంద్రంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ**

**-తహశీల్దార్ శ్రీనివాస రావుకు వినతిని అందజేత**

*కాటారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని పోచంపల్లి శివారులో గల సర్వే నెం.1లో గల 623ఎకరాల భూమిని 1995సంవత్సరం ముందు నుండి కాస్తు కబ్జాలో ఉన్న మద్రిపెల్లి, దంతాలపల్లి, చిదినేపల్లి, బొప్పారం గ్రామాల ఆదివాసీ, దళిత పేద రైతుల భూములకు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కాటారం తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా అటవీ శాఖ అధికారుల దాడులను నిలిపి వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ..మద్రిపెల్లి, దంతలపల్లె, బొప్పారం గ్రామాలకు చెందిన ఆదివాసీ, దళిత పేద రైతులు 1995సంవత్సరం ముందటి నుండి పోచంపల్లి శివారులో 619ఎకరాల భూమిని కాస్తు, కబ్జాలో ఉన్నటువంటి క్రమంలో 1996వ సంవత్సరంలో 118మంది రైతులపై అక్రమ కేసులను బనాయించి జైలు పాలు



చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా అటవీశాఖ అధికారుల దాడుల నుండి రక్షణ కల్పించి కాస్తు, కబ్జాలో ఉన్నటువంటి వారిని గుర్తించేందుకు రెవెన్యూ, అటవీ శాఖల ద్వారా ఆదివాసీ, దళిత పేద రైతులకు పట్టాలు ఇప్పించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, మంగయ్య సదువలి, కొత్తపల్లి లక్ష్మీ స్వామి, టుంటి లక్ష్మయ్య, కాల్వపల్లి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి రామినేని సురేందర్, రామినేని వెంకటరాజం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్, జిల్లా నాయకులు పోలం చిన్న రాజేందర్, గాదె రవీందర్, ప్రతాపగిరి ఉపసర్పంచ్ మెండ క్రాంతి కుమార్‌తో పాటు సుమారు 300మంది నిరుపేద రైతులు పాల్గొన్నారు.




## జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదానం

*భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేం ద్రంలోని 100 పడకల ఆసుపత్రి ఆవరణలో సోమవారం రోగులకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమంను చేపట్టగా సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష , మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా రైతు బందు సమితి అద్యక్షుడు హింగే మహేందర్, ఎంపిపి మందల లావణ్యాసాగర్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, వైస్ ఎంపిపి సముద్రాల దీపరాణిశ్రీనివాస్, యూత్ అర్బన్ అద్యక్షుడు బుర్రరాజు, శ్రీకాంత్ పటేల్, కట్ల పూర్ణచందర్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

*కాటారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి సోమవారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో బిజేపి నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 12వ విడత రూపాయలు 2వేలు రైతుల ఖాతాల్లోకి నేరుగా జమచేసినందుకు గాను ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..10గుంటల భూమి నుండి 5ఎకరాల లోపు భూమి ఉన్న ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6వేల చొప్పున, అదేవిధంగా 12వ విడతలో రూ.2వేలు రైతుల ఖాతాల్లోకి విడుదల చేసిన సందర్భంగా, ఫెర్టిలైజర్ బస్తాలకు కొన్ని వేల కోట్ల సబ్సిడీ ఇచ్చి రైతులను



ఆదుకుంటుందని అన్నారు. రైతులకు మద్ధతె ధర పెంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రధాని మోడీకి మండల రైతుల పోఆన ధన్యవాదాలు తెలిపినట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని రైతులు బిజేపిని ఆశీర్వదించాలన్నారు. తెలంగాణ ప్రజల మద్ధతు తెలంగాణ గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, చింతకాని ఎంపిటీసీ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన క్యాదర్శి ఉడుముల విజయ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, బిజేవైఎం మండల అధ్యక్షుడు ముద్రకోళ్ల సుధాకర్, షేక్ వస్తాదు, కొలుగూరి రవీందర్, మండల మహిళా అధ్యక్షురాలు నడిగోటి శ్రీవాణీ, బిజైవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి మంత్రి సునీల్, పాగే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతోనే సామాజిక న్యాయం

*భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద సోమవారం జనాబా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని కోరుతూ ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమంను చేపట్టారు. పద్మశాలీ సంఘం విద్యా విభాగం జిల్లా అద్యక్షుడు కుసుమ క్రిష్ణమోహన్ ఆద్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమంను చేపట్టారు. ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆద్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమంను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి

**-కొయ్యూరు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ**

*మల్హర్‌రావు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*



సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కొయ్యూర్ ఎస్ఐ తనుగుల సత్య నారాయణ కోరారు. సోమ వారం మండలంలోని శాలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద సిసి కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. సిసి కెమెరాల వల్ల నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, అంతేకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి ఉపకరిస్తాయన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు కొయ్యూర్, వల్లెంకుంట గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ముందుకు వచ్చి 4సిసి కెమెరాలకు ముందస్తుగా రూ.25వేల విరాళాన్ని అందజేశారు. వీరిని కొయ్యూరు పోలీసులు అభినందించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని దాతలు ముందుకు వచ్చి సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కొయ్యూరు పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## యాసంగి పంటల సాగుపై అవగాహన

*మహాముత్తారం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఏఈఓ శివకృష్ణ, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పి.జగపతి రావు, రైతులు పాల్గొన్నారు.



## వరిసాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవ్**

*మల్హర్‌రావు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

వరిసాగులో రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ యాదవన అన్నారు. సోమవారం మండలంలోని కొండంపేట గ్రామంలో వరి పొలాలను పరివీలించిన వ్యవసాయాధికారి, ప్రస్తుతం మండలంలో వరి చిరుపొట్ట నుండి ఈనిక దశలో ఉందని, వరిలో ఈదశలో ఆకు ముడత, అగ్గి తెగులు సమస్యను ప్రధానంగా గమనించడం జరిగిందన్నారు. ఆకుముడత నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడన 2గ్రాముల లీటర్ నీటికి లేదా క్లోరంట్రనెల్లిప్రోల్ 0.3యంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. అలాగే అగ్గితెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రాములు లీటర్ నీటిలో లేదా హెక్సాకోనోజోల్ల్ అనే మందును 2మిల్లీ లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.





## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి

మొగుళ్ళపల్లి,అక్టోబర్17,ప్రభాతవార్త: అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అబివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని బిజెపి భూపాలపల్లి నియోజక వర్గ కన్వినర్ మోరె రవిందర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 12వ విడుత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిది క్రింద,నగదు జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమ వారం మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వశేషగిరి ఆద్వర్యంలో మండల కేంద్రంలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయిందని విమర్శించారు. మునుగోడులో బిజెపి గెలువడం కాయమన్నారు.



ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి కుమ్మరి సారయ్య, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు బండారి రవిందర్,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజా గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్,తేప్ప రాజు,శ్రీదర్,రవిందర్ రావు,రాస బిక్షపతి, మల్లారెడ్డి,తిరుపతి తదితరులు పాల్గోన్నారు.

## ఉభయ రాష్ట్రాల ప్రచార కార్యదర్శిగా రాజేందర్

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ రాష్ట్రాల ఐఎన్‌టియుసి ప్రచార కార్యదర్శిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన పసునూటి రాజేందర్ నియామకం అయ్యారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి జనక్‌ప్రసాద్‌లు ఈ మేరకు నియామకం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్‌లో పని చేస్తున్న పసునూటి రాజేందర్ గతంలో కాంగ్రేస్, యూత్ కాంగ్రేస్‌లో చురుకుగా పని చేయగా ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రేస్ కమిటీ ఉపాద్యక్షులుగా, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాద్యక్షుడుగా కొనసాగుతున్నారు. కాగా రెండు రాష్ట్రాల ప్రచార కార్యదర్శిగా రాజేందర్‌ను నియమించటం పట్ల జయశంకర్ భూపాలపల్లి కాంగ్రేస్ పార్టీ, ఐఎన్‌టియుసి నాయకులు హర్షం ప్రకటించారు.

## మెపా జిల్లా ఉపాద్యక్షుడుగా రమేష్

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా మెపా అద్యక్షుడు రేగుల సహదేవ్ ముదిరాజ్ ఆద్వర్యంలో సోమవారం జిల్లా ఉపాద్యక్షుడుగా కౌటం రమేష్ ముదిరాజ్‌ను నియమించారు. నియామకం ఉత్తర్వులను రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదరి ్శ పులి దేవేందర్‌లు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం నాయకులు గూల్ల సత్తయ్య, పోతిరెడ్డి సత్తయ్య, పల్లెబోయిన సురేష్‌లు అందజేశారు.

## గ్రంధాలయ అభివృద్ధి కోసం చర్యలు

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ వెల్లడించారు. పట్టణంలోని కార్యాలయంలో సోమవారం సంస్థ కార్యదర్శి టి శ్రీలత, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూతన జిల్లా భవన నిర్మాణం, తాడిచర్ల శాఖ గ్రందాలయ భవన నిర్మాణం, ఖాళీల భర్తీ, పుస్తకాలు, ఇతర సామాగ్రి వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకులు చంద్రమౌళి, రాకేష్, శారద పాల్గోన్నారు.

## జాతీయ అవార్డుకు చందర్‌రావు ఎంపిక

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బందెల చందర్‌రావు జాతీయ స్థాయి అవార్డు దక్కింది. బహుజన సాహిత్య అకాడమి సంస్థ వారు ఈ ఏడాది బెస్ట్ సింగర్‌గా నేషనల్ అవార్డుకు ఎంపిక చేశారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలో మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్న బందెల చందర్‌రావు చిన్ననాటి నుండి పాటే నా ప్రాణంగా తన స్వరంతో ఎంతో మందిని మెప్పించారు. సింగరేణితో పాటు ఇతర స్వచ్చంద సంస్థలు నిర్వహించిన పలు పాటల పోటీలలో పాల్గొని అనేక పతకాలు, అవార్డులను గెలుచుకున్నారు. సింగరేణి, కోలిండియా స్థాయి పాటల పోటీలలో అవార్డులను గెల్చుకున్నారు. కాగా పాటల బందెల చందర్‌రావును బహుజన సాహిత్య అకాడమి జాతీయ అవార్డుకు ఎంపిక చేయగా నవంబర్ 13న దేశ రాజదాని డిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బెస్ట్ సింగర్ అవార్డును ప్రధానం చేయనున్నట్లు జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాక్రిష్ణ తెలిపారు. ఈ అవార్డు లెటర్‌ను జాతీయ అద్యక్షుడు నల్లా రాధాక్రిష్ణ, తెలంగాణ రాష్ట్ర అద్యక్షుడు యంయం గౌతమ్, కో ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, సెలక్షన్ కమిటీ మెంబర్ బత్తుల వెంకటేశ ్వర్లు అందజేశారు.

## ఉచిత డ్రైవింగ్ శిక్షణ ప్రారంభం

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంను పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం ప్రారంభించారు. భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్‌ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యంలో జిఎంఆర్‌ఎం ట్రస్ట్‌ను నిర్వహిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా నిరుపేదలకు అండగా ఉండటం కోసం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో దాదాపు 500 మందికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వటం జరిగిందని మున్సిపాలిటీ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ వెల్లడించారు. భూపాలపల్లి మండలంలోనిన రూరల్ గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకుల కోసం డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వటంతో పాటు లైసెన్స్‌లు అందించే కార్యక్రమంను రూరల్ యూత్ అద్యక్షుడు రఘుపతి ఆద్వర్యంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, మున్సిపాలిటి వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా రైతు బందు సమితి అద్యక్షుడు హింగే మహేందర్, ఎంపిపి మందల లావణ్యాసాగర్‌రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, వైస్ ఎంపిపి సముద్రాల దీపరాణిశ్రీనివాస్, యూత్ అర్బన్ అద్యక్షుడు బుర్రరాజు, సర్పంచ్ ప్రవీణ్, శరత్, బంటు రమేష్, శ్యాం, అనిల్, మహేందర్, శ్రీకాంత్ పటేల్, కట్ల పూర్ణచందర్ పాల్గోన్నారు.



## ఎస్‌ఐ రాజారామును సన్మానించిన శాలివాహనులు

నల్లబెల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



నల్లబెల్లి ఎస్‌ఐ నార్లపురం రాజారామును సోమవారం శాలివాహన సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆ సంఘం నాయకులు దూపాటి రవిప్రజాపతి, వడ్లూరి విష్ణు, సత్యం, మానుకొండ నాగరాజు, దేవేందర్, రవి, సురేందర్ పాల్గోన్నారు.

## పోడు భూమలు సర్వే పారదర్శకంగా చేపట్టాలి

నల్లబెల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పారదర్శకంగా సర్వే నిర్వహించి హక్కు పత్రాలు అందజేయాలని ఎంపిటీసీ సభావత్ దేవునాయక్ కోరారు. మండలంలోని మూడుచెక్కలపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో సోమవారం సంబందిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులందరికి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, గత కొంత కాలంగా పోడు చేసుకుంటున్న వారికి అట్టి భూమలు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ శ్రీను, అటవీ అధికారులు పాల్గోన్నారు.

# ఫేక్‌లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రజలు నకిలీ లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనవసర లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకొని ఇబ్బందులు పడోద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన 18 మంది బాదితుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కారం కాని పిర్యాదుల పురోగతిపై తమ కార్యాలయంకు నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.



# గ్రామ సభల ద్వారా పోడు భూములకు పట్టాలివ్వాలి

**- తులారం ప్రాజెక్టు పూర్తి చేసి త్రాగునీరు అందించాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న**

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం భూస్వాములకే రైతు బంధు ఇస్తుందని కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమైందని, ఇటీవల ప్రభుత్వం చేపడుతున్న పోడు భూముల సర్వేలను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సభల ద్వారా అర్హులైన పోడు రైతులకు పట్టాలివ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంతానికి పూర్తి స్థాయిలో త్రాగునీరు, సాగునీరు అందాలంటే తులారం ప్రాజెక్టును పునర్నిర్మాణం చేపట్టి, అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని, కౌలురైతులకు కూడా బ్యాంకులో ఋణాలు ఇచ్చి ఋణమాఫీ చేయాలని వ్యవసాయ రంగంపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. ముఖ్యంగా కోతుల బెడద వలన రైతులు పంట సాగు చేయలేకపోతున్నారని ప్రభుత్వం అటవీ శాఖ ద్వారా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న, నాయకులు బొబ్బ వెంకట్ రెడ్డి, నల్లపు సుధాకర్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు

**- గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ**

*మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

జిల్లాలో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న ముదిరాజులపై చర్యలు తీసుకోవాలని గంగపుత్ర యువజన సంఘం అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసే రెవెన్యూ అధికారులు సరైన విచారణ జరిపించి ఇవ్వాలని రిజర్వేషన్ల మార్పు విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందంటూ ముదిరాజులు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. గంగపుత్రులు ఎవరూ మనస్థాపానికి గురి కావద్దని ఇటీవల ప్రభుత్వం పోలీస్ శాఖలో నూతన ఉద్యోగాలలో చేరిన బిసి-డి గ్రూపుకు చెందిన ముదిరాజులు బిసి-ఎ గ్రూపులోని గంగపుత్ర కులం పేరుతో తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు సృష్టించి ఉద్యోగాలలో చేరారని తెలిపారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉపేందర్, నాగరాజు, శ్రీకాంత్, సంతోష్, నరేష్, ఉపేందర్, నరేందర్, సతీష్, సునీల్, రాజు, రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆదేశాలతో పోడు భూములపై సర్వే

**- ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేనా**

**- రాజకీయ పలుకుబడి ఉన్నవారికే భూమి దక్కుతుందా?**

**- అధికారుల సర్వే ఎటువైపు దారితీస్తుందో పోడు రైతుల ఆందోళన**

*మహబూబాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం పోడు భూములపై సమగ్ర విచారణ చేసి ఆ నివేదిక ద్వారా పోడు సాగుచేసుకుంటున్న రైతులకు న్యాయం చేసే విధంగా ఉండాలని ఆదేశాలివ్వగా అందుకనుగుణంగా గతకొన్ని రోజుల నుండి జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములపై అధికారుల సర్వే ముమ్మరం చేశారు. దానిలో భాగంగానే మండలంలోని నడివాడ, కంబాలపల్లి, గడ్డిగూడెం తండా ప్రాంతాలలో ఉన్న పోడు భూములపై సర్వే చేపట్టారు. దీంతో రైతులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలోనే పోడు భూములను నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటున్నామని, నిజమైన పోడు రైతులకు న్యాయం జరగాలంటే రాజకీయ పలుకుబడి ఉన్నవారి ఒత్తిడులకు తలొగ్గకుండా సర్వే చేపట్టి పట్టాలివ్వాలని రైతులు కోరుతున్నారు.



# మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

**- సందిగ్ధంలో పడిన అధికార మరియు కాంగ్రెస్ పార్టీలు**

**- పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పెదగాని సోమయ్య**

*తొర్రూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

మునుగోడులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైపు నియోజక వర్గ ప్రజలున్నారని రాష్ట్ర ప్రజలంతా చర్చించుకుంటున్నారన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పరిపాటి రామ్మోహన్ రెడ్డి, పూసల శ్రీమాన్, రాయపురం రాజ్‌కుమార్, కాగు నవీన్, నూకల నవీన్, పాల్గొన్నారు.



# బ్రిడ్జినిర్మాణం ద్వారా రైల్వేలైన్ ఏర్పాటు చేయాలి

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

రైల్వే మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలోని ఊరచెరువు మీదుగా సర్వేచేపట్టిన రైల్వే అధికారులు చెరువుపై రైలే ్వ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మూడవ లైన్ ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మద్దివంచ ఊరచెరువు మీదుగా ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల పార్టి ఆద్వర్యంలో రైతులతో కలిసి సోమవారం తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలోని 70ఎకరాల విస్థీరణంలో ఊరచెరువు ఉందని, దీని ఆయకట్టు కింద రైతు 200ఎకరాల భూమి సాగుచేసుకుంటున్నారని, చెరువు మీదుగా బ్రిడ్జినిర్మాణం చేయకుండా రైల్వేలైన్ నిర్మాణం చేపడితే రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులు పంటలు పండించుకునేందుకు సాగునీరందిస్తున్న చెరువును కాపాడాలని, మూడవరైల్వే లైన్ నిర్మాణం కోసం బ్రిడ్జినిర్మాణం చేపట్టి ఏర్పాటు చేసి సాగురైతులను కాపాడాలని కోరారు. ఈఆకర్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రమేష్, జనార్ధన్, బిక్షమయ్య, బిక్షం, వెంకన్న, యశ్వంత్, రైతులు, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే విద్యార్థి స్థాయి నుండే



కష్టపడి ఇష్టంగా చదవినప్పుడే అనుకున్నది సాధిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రు అన్నారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణపల్లి లక్ష్మీపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ ్వర్యంలో జాతీయ ప్రతిభ స్కాలర్‌షిప్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి, ఆకుల శ్రీకాంత్, సురేష్, కిష్టయ్య, ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎండి. రఫి, కె. కిరణ్ కుమార్, శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్తు

*కురవి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

సమాజంలో విద్యార్థుల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమని స్ఫూర్తి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాంపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు




ఎన్ఎంఎంఎస్ ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌తో పాటు పేద విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సొసైటీ సభ్యులు మేకల కృష్ణయ్య, సురేష్, భిక్షం, శంకర్, దంత ప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పాఠశాలలో ధరఖాస్తులకు ఆహ్వానం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:*

జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరానికి గాను బాలబాలికల ప్రవేశాల కొరకు విద్యార్థినీ విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పూర్తి వివరాల కోసం తొర్రూరు ప్రిన్సిపల్ ఫోన్ నెం.79950 57928, కురవి ప్రిన్సిపల్ సెల్ నెం.95509 50343, మహబూబాబాద్ ప్రిన్సిపల్ సెల్ నెం.73311 70852 సంప్రదించాలని కోరారు.

# క్రీడలను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలి

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

ఈనెల21న పోలీస్ అమరవీరుల ధినోత్సవాన్ని పురష్కరించుకొని పోలీస్‌శాఖ ఆద్వర్యంలో ఈనెల19న మండల పరిధి మర్రిగూడెం గ్రామంలోని శ్రీవేటవెంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నిర్వహించనున్న క్రీడలను ఆసక్తిగల క్రీఢాకారులు సద్వినియోగం చేసుకొని క్రీఢలను విజయవంతం చేయాలని ఎస్సై బాణోత్ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలలో ఆసక్తిగల క్రీఢాకారులు తమ పేర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని పెర్కొన్నారు.

## ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా రవీందర్

పెద్దవంగర,అక్టోబర్ 17,ప్రభాతవార్త

మండలంలోని శంకర్‌తండాకు చెందిన ఇస్లావత్ రవీందర్ పవార్‌ను ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు దాస్‌రాం నాయక్,జాతీయ ప్రధాన కార్యదర్శి డా.నరేందర్ పవార్‌ల అధ్యక్షతన సోమవారం హైదారాబాద్‌లోని ఎల్‌హెచ్‌పిఎస్ సెంట్రల్ కార్యాలయంలో జరిగిన సాధరణ సమావేశంలో రవీందర్ పవార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని,నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకుల సహాకారంతో సంఘం భలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఎల్‌హెచ్‌పిఎస్ పోరాటలతోనే తండాలు గ్రామపంచాయితీలుగా ఏర్పడినాయని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 10శాతం రిజర్వేషన్ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు అని అన్నారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఎల్‌హెచ్‌పిఎస్ లంబాడి సమాజ్ పరివర్తన్ యాత్ర ఉటుందన్నారు.నాకిచ్చిన ఈ బాధ్యతను తూచ తప్పకుండా నిర్వర్తిస్తానని,నా పదవికి సహాకారించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్,జాతీయ ఉపాధ్యాక్షుడు వసంత్ నాయక్,నాయకులు ప్రకాష్,వాసునాయక్, గోవింద్ నాయక్,మహిళ నాయకులు శాంతి,ఉపేంద్ర తదితరులు పాల్గోన్నారు.



## గురుకులాన్ని మండల కేంద్రానికి తరలించాలి

నర్సింహులపేట,అక్టోబర్ 17,ప్రభాతవార్త

బాలికల గురుకులాన్ని మండల కేంద్రానికి తరలించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రనాయకులు పట్ల మధు డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక తహ శీల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి ఎఎస్ఓ కిరణ్‌కు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రానికి మంజూరి చేసి,చాల సంవత్సరాలు అవుతున్నప్పటికి మండల కేం ద్రంలో బాలికల గురుకుల పాఠశాల కార్యకలాపాలు నిర్వహించకుండ మరిపెడలో కార్యకలాపాలు నిర్వహిం చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నా రన్నారు.తక్షణమే మండల కేంద్రంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. లేనియేడల ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్,యశ్వంత్,నవీన్,ప్రవీణ్,మహేష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన

చిన్నగూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలలో భాగంగా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం బండి వెంకన్న గ్రామప్రజలకు అవగాహన కల్పించారు.సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో కళాబృందంతో కళాజాత కార్యక్రమంలో గ్రామ పంచాయితీ ప్రజలకు తెలంగాణ రాష్ట్రం చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొమెరి వెంకన్న, గడ్డం రాజమౌళి, బొండయ్య, అనిల్,కవిత,రాజేంద్ర ప్రసాద్,పెరుమాండ్ల బాబు,నలగాటి సుధాకర్ రావు,సింధూజ,పంచాయితీ కార్యదర్శి జి. సోమన్న,గ్రామస్తులు భర్తపురం కొమురెల్లి,ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాకుతో పాడిగేదెలు దుర్మరణం

**-విద్యుత్ సరఫరా కోసం అధికారులు అనుమతి పొందలేదు**

**-పాడిగేదెల మృతితో ఆందోళనలో యజమాని కుటుంబం**

**-సంఘటన స్థలాన్ని సందర్శించిన విద్యుత్ శాఖ అధికారులు**

**-గేదెల మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**

తాడ్వాయి, ప్రభాతవార్త :

విద్యుత్ షాక్‌తో పాడిగేదెలు దుర్మరణం చెందిన సంఘటన తాడ్వాయి మండలం కాటాపురం గ్రామం వెనుక బైరుభూమిలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. కాటాపురంకు చెందిన షాయిరి గాంధీ అనే యజమానికి చెందిన పాడిగేదెలను గేదెల కాపరి తీసుకుని మేతకు వెళ్ళాడు. గ్రామం వెనుక బైరుభూమిలో గేదెలను మేపుతున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ స్థలం నుండి వేలాడి ఉన్న తీగతగిలి విద్యుత్ షాకుకు గురై గేదెలు దుర్మరణం చెందాయి. ఈ విషయాన్ని చూసిన సమీప పంటపొల్లాల్లో గల వ్యక్తులు గేదెల కాపరికి తెలిపారు. ఈ క్రమంలో గమనించిన గేదెల కాపరి దగ్గరికి వెళ్ళకుండా దూరం నుండే గమనించాడు. ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలిపాడు. ఈ క్రమంలో గేదెలు చనిపోయిన సంఘటన స్థలం దగ్గరిలోనే కాటాపురం గ్రామానికి చెందిన తోట నాగేష్ అనే రైతు మరో వ్యక్తికి చెందిన పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. పంటపొలం పొట్ట దశకు చేరుకుంది. సాగునీరు లేక ఎండిపోతున్న క్రమంలో తన పొలంలో వేసిన బోరుకు విద్యుత్ సరఫరా లేనందున రోడ్డు అవతల గల స్థంబానికి విద్యుత్ వైర్లను తొలగించి విద్యుత్ శాఖ అదికారుల అనుమతి లేకుండానే విద్యుత్ సరఫరాను చేస్తున్నాడు. ఈ క్రమంలో వైర్ భూమి మీద వ్రేలాడి ఉంది. అలాంటి వైరు మేతమేస్తున్న గేదెలకు తగలడంతో అక్కడి కక్కడే మృతిచెందాయి. ఈ విషయం తెలిసిన పాడిగేదెల యజమాని షాయిర్ గాంధీ సంఘటన స్థలానికి వచ్చాడు. తన పాడిగేదెల మృతికి కారణమైన తోట నగేష్‌ను నిలదీశాడు. తెలియకుండా జరిగిందని, అనుకోకుండా జరిగిన సంఘటనపై తానేమి చేయాలని ముఖం చాటే శాడు. దీంతో బాధిత య జమాని తాడ్వాయి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అధికారులను విలేకర్లు వివరణ కోరగా .. తోట నగేష్ అనే రైతు తమ అనుమతి పొందలేదని, దొంగ కరెంటు పెట్టుకుంటున్నాడని తెలిపారు. పాడిగేదెల మృతికి కారణమైన వ్యక్తికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,కోరారు.



## మునుగోడు వెళ్ళి రాజగోపాల్ రెడ్డిని కలిసిన బిజెపి శ్రేణులు

మల్యాల, ప్రభాత వార్త:

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బరిలో ఉన్న బిజెపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభతో పాటు పలువురు బిజెపి శ్రేణులు మునుగోడు క్యాంపు కార్యాలయంలో కలిసి ఆయనతో పాటు ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండలం పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, కొడిమ్యాల గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, బిజెపికి చెందిన బొట్ల ప్రసాద్, వెంకన్న తదితరులు ఉన్నారు.



# తొర్రూరు వార్త

## ఓటర్ ఐడీతో ఆధార్‌లింక్ వందశాతం పూర్తిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:

మండలంలో ఓటరు ఐడీతో ఆధార్ లింక్ వందశాతం పూర్తిచేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ లావుడ్య పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు.



సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బీఎల్‌వోలు, వీఆర్‌ఏలకు ఫామ్-6, కొత్త ఓటరు నమోదు, ఓటరుఐడీతో ఆధార్ లింక్‌పై తగు సూచనలు చేశారు. మండలం మొత్తంలో 40,334ఓటర్లు ఉండగా 27,737మాత్రమే అనగా 68.77శాతం మాత్రమే ఓటరు ఐడీతో ఆధార్‌లింక్ చేయడం జరిగిందన్నారు. ఇంకా 12,597పూర్తి చేయాల్సి ఉందని వారంలోపు వందశాతం పూర్తి చేయాలని అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్, అర్జున్, బూత్‌లెవల్ అధికారులు, వీఆర్ఏలు పాలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, యాదేశ్, అభి, రమ్యజ్యోతి, శివ, అశోక్,పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త:

గాంధీభవన్‌లో సోమవారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నికలుజరిగాయి. ఈసందర్భంగా టీపీసీసీ మెంబర్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

జనగామటౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:

గాంధీభవన్‌లో సోమవారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఎన్నికలుజరిగాయి. ఈసందర్భంగా జరిగిన ఎలక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జనగామ నియోజకవర్గం నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన ఓటుహక్కును వినియెాగించుకున్నట్లు తెలిపారు. గతంలో పీసీసీ మెంబర్‌గా ఓటు హక్కు దారునిగా నియమితులైన విషయం విధితమే. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రతో కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకుని ప్రజాధారణ పొందుతుందని తెలియచేశారు. అలాగే మునుగోడులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.



## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

మూరుమూల ప్రాంత ప్రజలు తమ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు యూనియన్ బ్యాంక్ శాఖ మేనేజర్ బన్సీలాల్ కోరారు. మండలంలోని పూర్తి అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ గ్రామంలో బ్యాంక్ ఆధ్వర్యంలో కృషి పాఠశాల కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గడపగడపకు బ్యాంకు సేవలను తీసుకువెళ్లాలనే లక్ష్యంతో తమ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో గ్రామగ్రామాన ప్రజలను కలిసి వివరించడం జరుగుతున్నదన్నారు. రైతులకు, పొదుపు సంఘాల మహిళలకు స్వయం సహాయక రుణాలు, వ్యాపార యూనిట్లు ఉన్నవారికి ముద్ర రుణాలు ఇవ్వడం ధ్యేయంగా తమ బ్యాంకు పని చేస్తున్నదన్నారు. బా ్యంకు రుణాలు పొంది ఉన్న ఖాతాదారులు తమ రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని, రైతులు తమ పంట రుణాలను రెను ్యవల్ చేసుకోవాలని, బ్యాంకు బీమాలు చేసుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ అవగాహన సమావేశంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఐకెపి ఎపిఎం రవీందర్, ఎంపిటిసి రేగ ప్రవల్లిక, సర్పంచ్‌లు ఈసం సంధ్య, జ్యోతి, బ్యాంక్ ఎఫ్ఓ మయూరి, గాదె సాగర్, నవీన్‌కుమార్, బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్లు, హనుమాన్‌తండా, బోరింగ్‌తండా, పరికల తండా, కొంగరగిద్ద, నేలవంచ, ఊట్ల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఓంకార్ వర్ధంతి

*గూడూరు/ కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, ఎంసిపిఐయు వ్యవస్థాపక నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతిని ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకుడిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఓంకార్ అనేక సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యుడు పానుగంటి నర్సయ్య, నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, బానోతు లాలు, అర్కాల స్వామి పాల్గొన్నారు.

**కేసముద్రంలో....**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ వర్ధంతిని ఎంసిపిఐయు మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఓంకార్ చిత్రపటానికి ఆపార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాటి నైజాం పాలనలో ప్రజలపై కొనసాగిన దమనకాండకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ పోరాటాల్లో పాల్గొన్న ఓంకార్ పేదల పక్షాన నిలబడ్డాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఎస్‌కె సలీం, వెన్ను ఎల్లయ్య, జాటోత్ బిచ్చా, వేల్పుల వెంకన్న, సముద్రాల మల్లయ్య, కనుకుల రాంబాబు, నేరడి వీరస్వామి, తూల యాకయ్య పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పని చేయాలి

*కేసముద్రం, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరచాలని తొలిమెట్టు జిల్లా ప్రత్యేకాధికారి విజయకుమారి కోరారు. మండలంలోని తాళ్లపూసపల్లి, ధర్మారంతండా, అన్నారం పాఠశాలలను సోమవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సదర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థుల విదా ్యప్రగతిని, తొలిమెట్టు రికార్డులను, ఉపాధ్యాయుల మాదిరి పాఠ్యాంశాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విశయ పరిజ్ఞానం గమనించారు. విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తొలి మెట్టు కార్యక్రమాన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్శనలో సిఆర్‌పి నేరెళ్ల పద్మ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవేంకటేశ్వర స్వామికి గరుఢసేవ

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

స్వయాన తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వేటమార్గాన వచ్చి కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా కళ్యాణం అనంతరం గార్లకు చేరుకున్న శ్రీవేంకటేశ్వర స్వామికి సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో వైభవంగా గురుఢ సేవ నిర్వహించారు. మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో వారం రోజులు పాటు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ముగించుకొని గార్లకు చేరుకొన్నాక బ్రహ్మోత్సవాలలో భాగంగా గార్లలో స్వామివారికి గరుఢ సేవ నిర్వహించడం ఆనవాయితీ, అర్చకులు రామాయణ రామాచార్యులు, యాదగిరిస్వామి, వెంకటరామస్వామి,లు ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు జరిపించి నూతన పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పూలమాలలతో అంగరంగ వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై స్వామివారిని అలంకరించగా మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాల్గొని గరుఢసేవను ప్రారంభించారు. సన్నాయి, మేళతాళాలతో గోవిందా.. గోవిందా.. భక్తుల నామస్మరణాలతో ఆలయం నుండి ప్రారంభమైన గరుఢ సేవ మండల కేంద్రంలోని పురవీధుల గుండా ప్రదర్శిస్తు కోలాటాలు వెస్తు తిరిగి ఆలయాన్ని చేరుకున్నారు. ఈసందర్భంగా భక్తులు స్వామి, అమ్మవారలకు హరతులు, కానుకలు సమర్పించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వేటవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు ఆలయఅర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి,లను ఆలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాద్యక్షులు అర్చకులు వీరస్వామి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాద్యక్షులు వీరస్వామి, తిరుమల తిరుపతి జిల్లా ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములు, కిషోర్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, వేమిశెట్టి శ్రీనివాస్, సతీష్, కోటవంశస్తులు వీరభద్రం, కోటపాపారావు,మహిళా భక్తులు, కోలాట బృందం, అర్చకులు, పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్ముల వర్ధంతి

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

మండలానికి చెందిన దివంగత యువజన కాంగ్రెస్ నాయకుడు జమ్ముల కృష్ణారెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న జమ్ముల విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, చిట్టె వెంకన్న, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంపత్, జమ్ముల హేమలతారెడ్డిలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## 19న ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఈనెల 19న వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత కొంతకాలంగా బెల్లం, నాటు సారాయి అక్రమ రవాణాకు సంబంధించిన వివిధ కేసుల్లో సీజ్ చేసిన 25 వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఈనెల 12ననే బహిరంగవేలం వేయడానికి నిర్ణయించినప్పటికీ కొన్ని అనివార్యకారణాల వల్ల వేలం నిర్వహించలేకపోయామన్నారు. వేలం వేసే వాటిలో రెండు కార్లు, మూడు ఆటోలు, 20 ద్విచక్రవాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు స్వయంగా వేలంలో పాల్గొనవచ్చని సిఐ తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త*

పట్టణంలోని శివాలయం వీధికి చెందిన భూసాని లచ్చమ్మ అనే వృద్దురాలు సోమవారం మృతి చెందగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వృద్దురాలి దహన సంస్కారాల నిమిత్తం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ రూ.5వేలు ఆర్ధికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, ఎండి రసూల్, ఉపసర్పంచ్ సంపత్, యాదగిరి, మల్లేష్, వార్డు సభ్యులు యాకయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## అనాద పిల్లలకు దుప్పట్లు పంపిణి

*గార్ల, అక్టోబర్17 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని నిర్మలా హైస్కూల్ ఆశ్రమంలో చదువుకుంటున్న ఆనాదపిల్లలకు సోమవారం ఎస్సై బాణోత్ వెంకన్న చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబులుగా పనిచేస్తున్న బాలకృష్ణ సేవాదృక్పదంతో అందించిన దుప్పట్లను ఎస్సై బాణోత్ వెంకన్న బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణతో కలిసి అనాదపిల్లకు దుప్పట్లు పంపిణి చేశారు. సమాజంలో సేవా దృక్ప దంను పెంపొ ందించుకోవాలని మానవసేవయే మాధవసేవ అని, సీతా కాలంలో చలిని తట్టు కునేందుకు పిల్లలకు దుప్పట్లు అందించడానికి ముందుకు రావడం అభి నంద నీయమ న్నారు. ఈకా ర్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్, దిలీప్, పిల్లలు, తదితరులున్నారు.



# పేదలకు ఉన్నత విద్యనుఅందించేందుకే గురుకులాల ఏర్పాటు

## వేములపల్లి పౌండేషన్‌కు తమవంతు సహాకారం

## బస్టాండ్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి గంగుల

**చెన్నారావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్నటువంటి పేద వర్గాల విద్యార్థులకు అందించేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర బీసి సంక్షేమ,పౌర సరపరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ పౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆద్వర్యంలో వేములపల్లి మొగిళి మెమోరియల్ పేర ప్రధానరహదారి చెంతనే ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేశారు.ఇందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి బస్టాండును ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో సైతం బీసీ గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.ఇలాంటి అవకాశాలను పేద విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు, కాగాఏలాంటి స్వార్థం లేకుండా పౌండేషన్ పేర బస్టాండ్ ఏర్పాటు చేయడం అభినంధనీయమని అన్నారు.రానున్న రోజుల్లో పౌండేషన్ మరిన్నిసేవ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఇలాంటి సమాజ సేవలను వెలకట్టలేమన్నారు.పౌండేషన్ పటిష్టానికి తమవంతు సహాకారం ఎల్లాప్పుడు ఉంటుంద అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజాప్రతినిధులు,రైస్ మిల్లర్ అసోసియోషన్ బాద్యులు మంత్రి,ఎమ్మెల్యేలకు శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం బస్టాండ్ కూడలిలో ఉన్నటువంటి స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.పౌండేషన్ బాద్యులు వేములపల్లి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు సుంకరి లావణ్యా,ఎంపీపీ కళావతి,జెడ్పీటీసి పత్తినాయక్,టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు నామాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ,మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డి, జెడ్పీకోఆప్షన్ ఎండీ రఫి, తూటి శ్రీనివాస్, రామ్‌రెడి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# టిప్పర్‌లతో రోడ్డు ధ్వంసం..

**పెద్దవంగర,అక్టోబర్ 17,ప్రభాతవార్త**

లక్షల రుపాయలతో వేసిన రోడ్డు భారీ వాహనల తాకిడికి తట్టుకోలేక పూర్తిగా పగుళ్ల వచ్చి వాహనదారులు తిరుగే పరిస్థితి లేకుండా తయారయ్యింది.మండల కేంద్రం నుండి పెద్దవంగర గ్రామానికి పోమే దారిలో కల్వర్టుకు భారి రంధ్రం పడి రోడ్డుమొత్తం పగుళ్లకు దారి తిసింది.పరిమితికి మించి లోడ్ ఉన్నా టిప్పర్లు రాత్రి పగులు తిరగాడంతో రోడ్డు ధ్వంసమయ్యింది.ప్రజా రవాణా రోడ్డుపై నిషేదం ఉన్నా ఆర్అండ్‌బీ శాఖ ఇంజనీర్లు,అధికారులు కానీ పట్టించుకోకపోవడం శోచనీయం.రోడ్డుపై పడ్డ గుంతలు రాత్రి పూట కనిపించక ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు.టిప్పర్ల అతివేగం రోడ్లపై పడ్డ గుంతలు దుమ్ము దూళి కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్న సంబంధిత శాఖల అధికారులు కానీ,రెవెన్యూ,పోలీసు అధికారులు కానీ పట్టించుకోకుండా వెంచర్ల యాజమాన్యంతో కుమ్మకై మాములుగా చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.టిప్పర్లు వరుస పెట్టి ఓవర్ లోడ్‌తో అటు ఇటు తిరగడంతో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి.ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు కానీ,ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం వెనుక ఉన్నా మతలబు ఏమిటనే అనుమానం కలుగుతుందని పలువురు అనుకుటుంన్నారు.



# అధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు వేగవంతంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే పురస్కరించుకుని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికిచెందిన పసులాది ఎల్లమ్మ తమ కూలీ పనులపై జీవిస్తున్నామని ముగ్గురు పిల్లలు ఉన్నారని ఉండడానికి ఇల్లులేదని, రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేశారు. అదేమండలంలోని గూడూరు గ్రామానికి చెందిన జ్యోతిప్రజ్ఞ తన తండ్రి మృతిచెందడంతో తనకు రావాల్సిన తండ్రివాట మూడు ఎకరాలు పెద్దనాన్న తనపేరుతో చేయించుకున్నారని తనకు న్యాయం చేయాలని కోరింది. రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికిచెందిన వెలిశాల సోమలింగం సర్వేనంబర్ 334లో అన్నదమ్ముల భూమి జాతీయ రహదారుల కొరకు తీసుకోవడం జరిగిందని, అందులోతనకు అన్యాయం జరిగిందని తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. దేవరుప్పుల మండలం పడమటితండా గ్రామానికిచెందిన గుగులోతు తిరుపతి తన అనుమతి లేకుండానే సర్వేనంబర్ 126/ఏ/2 ఎకరం 20గుంటల సొంత భూమిలో పంచాయతీ అధికారులు బోర్ వేశారని తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన సుడిగల మహేందర్ తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని కేవలం రెండు ఎకరాల వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న తనకు జీవనాధారంలో ఇబ్బందులు తొలగించుకునేందుకు రేషన్‌కార్డు మంజూరు చేయించాలని విజ్ఞప్తి అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యలను సాధ్యమైనంత మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్‌డే లో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పరీక్షల నిర్వహణ విజయవంతానికి కృషిచేసిన అధికారులను అభినందించిన కలెక్టర్..:

జిల్లాలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసి పరీక్షల విజయవంతానికి కృషిచేసిన అధికారులు అందరికి పేరుపేరునా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడారు. ఉన్నతాధికారుల నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించిన అధికారులను కలెక్టర్ ప్రశంసించారు. ఇదే స్పూర్తితో మున్ముందు కూడా మరిన్ని విజయాలు సాధించాలని మనస్పూర్తిగా కోరారు. ప్రతీ అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తు జిల్లాకు మంచిపేరు తేవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా పనితీరను ఉన్నతాధికారులు కూడా ప్రశంసిస్తున్నారని ఇదే తరహాలో మరిన్ని విజయాలు సాధించాలని ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణీలో వచ్చిన పిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ప్రజావాణీలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించి వారి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణీ కార్యక్రమం నిర్వహించగా ప్రజల నుండి వచ్చిన 28 పిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను పరిష్కరించుటకు సంబందిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

# రక్షణ సూత్రాలు పాటించి ప్రమాదాలు నివారించాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

భూగర్భ గనులలో రక్షణ సూత్రాలను పాటించటం ద్వారా ప్రమాదాలను నివారించాలని జీఎం సేఫ్టీ కే గురువయ్య అన్నారు. 53వ రక్షణ వార్సికోత్సవాలను పురస్కరించుకొని స్థానిక కేటికే 1వ గనిలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ ఎన్‌విరావు అద్యక్షతన రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జీఎం సేఫ్టీ గురువయ్య, ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువయ్య మాట్లాడుతూ రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు కేవిరావు, శ్రీధర్, మురళీక్రిష్ణ, జిఎల్ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసులు, తోట సత్యనారాయణ, అమర్‌నాథ్, వెంకటేశ్వర్‌రావు, ఎస్ఎన్‌పాండే, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణకాంత్, ప్రవీణ్‌కుమార్, యాసీన్ మిర్జా, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, జి శ్రీనివాస్, కే రవి, మాటేటీ శ్రీనివాస్ పాల్గోన్నారు.

# అంగన్వాడీలో దొంగలు పడ్డారు

## నూనెతో పాటు పప్పు ధాన్యాలు, గుడ్లు మాయం

**చిన్నగూడూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతి నెల మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నపిల్లలు, గర్భిణీ, బాలింతలకు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో నాణ్యమైన వంటసామాగ్రితో పాటు, కోడిగ్రుడ్లు, ఆకుకూరలు, పప్పుదినుసులు, ఇతర సామాగ్రిని సరఫరా చేస్తుంది. అయితే సోమవారం మండల కే ంద్రంలో మొదటి సెంటర్ అంగనా ్వడీ కేంద్రంలో ఆదివారం కావడం వలన తలుపులు పగుల కొట్టి 10 నూనె ప్యాకెట్లు, 7 కిలోల పప్పు, 5 కేసుల కోడిగ్రుడ్లు దొంగిలించారని అంగన్వాడీ టీచర్‌తో పాటు ఆయా తెలిపారు. అంగన్వాడీ సెంటర్‌కు వచ్చి తలుపులు తీయగా ఇలాంటి సంఘటన జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామస్తులు దొంగతనం జరిగిన తీరుపట్ల అనుమానాలు వ్యక్తం చేస్తూ అంగన్వాడీ సెంటర్లో దొంగతనం జరగడానికి కారణం ఇంటి దొంగలేనా లేక మరో వ్యక్తులా అనే అనుమానాలు వ్యక్తం చేస్తూ దీనిపై పూర్తి విచారణ చేస్తే అసలు విషయం తెలుస్తుందని అధికారులను కోరారు.

